నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 14-6-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 237 పేజీలు:6 వెల: రూ.1/-

పత్తి విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠినచర్యలు

– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్ జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); పత్తి విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠినచర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. పత్తి సాగుకు రైతులు ఉపయోగించేది ఃఉ ఎ ఎ హైబ్రిడ్ విత్తనాలు అని.. అన్ని కంపెనీల పత్తి విత్తనాలు ఒక్కటే రకమైనవేనని తెలిపారు. ప్రైవేటు కంపెనీలు ఉత్పత్తి చేసే ఈ విత్తనాల 400 గ్రాముల ప్యాకెట్ ధరను కేంద్ర ప్రభుత్వం గరిష్ఠంగా రూ.450గా నిర్ణయించిందని పేర్కొన్నారు. పత్తి విత్తనాల ధరను నిర్ణయించేది కేంద్ర ప్రభుత్వమే అయినప్పటికీ వాటి నియంత్రణ రాష్ట్రాల చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు.అయితే కొన్ని కంపెనీలు దురాశతో పత్తి విత్తనాల కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. అటువంటి డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని.. అవసరమైతే వాళ్ల లైసెన్స్‌లు రద్దు చేయడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. విత్తనాలు దొరకవేమో అని రైతులు కంగారు పడొద్దని.. అవసరమైన దానికంటే అధికంగానే పత్తి విత్తనాలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సీజన్‌లో 65 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని అంచనా వేశారని.. అంటే 58,500 క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతాయని పేర్కొన్నారు. అయితే మార్కెట్‌లో అన్ని కంపెనీల విత్తనాలు కలిపి 77,500 క్వింటాళ్ల వరకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

టీఎస్ ఈసెట్ ఫలితాల్లో 93.07 శాతం ఉత్తీర్ణత

హైదరాబాద్ జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీఎస్ ఈసెట్-2023 ఫలితాలు విడుదలయ్యాయి. ఫలితాలను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మంగళవారం సాయంత్రం 4 గంటలకు విడుదల చేశారు. టీఎస్ ఈసెట్ ఫలితాల్లో 93.07 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల విడుదల కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రవీందర్, ఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ పాల్గొన్నారు.పాలిటెక్నిక్, బీఎస్సీ (గణితం) పూర్తిచేసిన విద్యార్థులకు ఈసెట్‌లో ర్యాంకుల ఆధారంగా బీటెక్ కోర్సుల్లో ల్యాటరల్ ఎంట్రీ (రెండో సంవత్సరంలో) ప్రవేశాలు కల్పిస్తారు. ఈ ఏడాది మే 20న నిర్వహించిన టీఎస్ ఈసెట్‌కు 22,454 మంది విద్యార్థులు హాజరైన విషయం తెలిసిందే.

హజ్ యాత్రకు వెళుతున్న ఐ ఎఫ్ ఎస్ అధికారి షఫీ ఉల్లాకు.. గులాం అహ్మద్ హుస్సేన్ ఆత్మీయ సన్మానం

కరీంనగర్, జూన్ 13: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ హజ్ కమిటీ ముఖ్య కార్య నిర్వహణ అధికారి తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకులాల సెక్రటరీ బీ. షఫీఉల్లా పవిత్రమైనటువంటి హజ్ యాత్రకు మక్కా నగరానికి వెళుతున్న సందర్భంగా ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మంగళవారం హజ్ కమిటీ చైర్మన్ మహమ్మద్ సలీం, వక్ఫ్ బోర్డు చైర్మన్ మసీఉల్లా ఖాన్లతో కలిసి హజ్ హౌస్ లో పూలమాలలు, శాలువాతో ఆత్మీయంగా సన్మానం చేశారు. అంతకుముందు హజ్ యాత్రకు వెళుతున్న యాత్రికుల బస్సుకు జెండా ఊపి గులాం అహ్మద్ హుస్సేన్ బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఐఎఫ్ఎస్ అధికారి షఫీ ఉల్లా తెలంగాణ ప్రభుత్వంలో మైనారిటీ అభివృద్ధి శాఖలో మంచి నిబద్ధత కలిగిన అధికారి అని ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. షఫీ ఉల్లా ఆధ్వర్యంలో గత తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక హజ్ కమిటీ ద్వారా యాత్రికులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఇబ్బందులు తలెత్తకుండా సేవలందిస్తున్నారని కొనియాడారు తెలంగాణ రాష్ట్ర మైనార్టీ గురుకులాల కార్యదర్శిగా సమర్థవంతంగా 204 మైనార్టీ గురుకులాలను ముందుకు తీసుకెళ్లడంలో మైనార్టీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో షఫీ ఉల్లా పాత్ర కీలకంగా ఉందన్నారు పవిత్రమైనటువంటి హజ్ యాత్ర దిగ్విజయంగా ముగించుకొని క్షేమంగా తిరిగి రావాలని గులాం అహ్మద్ హుస్సేన్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు, వక్ఫ్ బోర్డ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సై, కానిస్టేబుల్ ఎంపిక వేగవంతం.. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ షురూ

జోగులాంబ, జూన్ 13:: ఎస్సై, కానిస్టేబుల్ స్థాయి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ వేగవంతం కాబోతోంది. ఇందులో భాగంగా తుది రాత పరీక్షలో అర్హత సాధించిన జోగులాంబ గద్వాల్, వనపర్తి జిల్లాలకు చెందిన వారి ధ్రువపత్రాలను వెరిఫై చేయనున్నారు. రేపటి (బుధవారం) నుండి ఈ నెల 24వ తేదీ వరకు 4,967 మంది అభ్యర్థుల వెరిఫికేషన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఓ సతీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పరిశీలించనుందని ఎస్సీ కె సృజన తెలిపారు.ఈ సందర్భంగా వెరిఫికేషన్ కు వచ్చే అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. అభ్యర్థులకు కేటాయించిన తేదిన ఉదయం 9 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలన్నారు. మహిళా అభ్యర్థులు ఉదయం 8 గంటలకే జిల్లా పోలీస్ ఆఫీసులో రిపోర్ట్ చేయాలన్నారు. వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న ఇంటిమేషన్ లెటర్ ను తప్పనిసరిగా చూపించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు వివరాల్లో సవరణలు అవసరం లేని అభ్యర్థులు నేరుగా పత్రాల పరిశీలన చేసుకోవచ్చని ఎస్సీ తెలిపారు.

ఒకవేళ సవరణ కోసం ఇప్పటికే ఆన్లైన్ లో అర్జీ పెట్టుకొని ఉంటే ఆ కాపీనీ తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలన్నారు. అభ్యర్థి సమక్షంలోనే ఆ సవరణలను అధికారులు ఆమోదిస్తారని, అభ్యర్థులు డ్రైవింగ్ కు సంబందించిన ధ్రువీకరణ పత్రాలు వెంట తెచ్చుకోవాలని చెప్పారు.

నేటి కందం– నేటిక అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ జాలిన ప్రతిభించించగ–
పాలితులు పలుతే కాతేర చక్కనిరూపున్
జాలు నాసగ నమెరికా
ఖ్యాతిని పొందించి నేటి కల్పన జతగెన్ ॥

(14-6-1777 అమెరికా జాతీయ పతాకకు తొలిరూపు యివ్వబడిన రోజు...)

–రాధశ్రీ

సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

మహిళా సంక్షేమంలో తెలంగాణ యావత్ దేశానికే ఆదర్శం: కేటీఆర్

హైదరాబాద్ జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మహిళా సంక్షేమంలో తెలంగాణ యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్ సర్కార్ అప్పుడే పుట్టిన ఆడబిడ్డ నుంచి ఆరు పదులు దాటిన అవ్వల వరకు అందరినీ కంటికి రెప్పలా కాపాడుతుందని తెలిపారు. ఆకాశంలో సగం కాదు.. ఆమే ఆకాశం అని.. సంక్షేమంలో సగం కాదు.. ఆమే అగ్రభాగం అని వ్యాఖ్యానించారు. అమ్మఒడి వాహనమైనా.. ఆరోగ్యలక్ష్మి పథకమైనా.. నీతి ఆయోగ్ ప్రశంసల వర్షం.. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ హర్షం దక్కిందని అన్నారు.దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. భర్తను కోల్పోయిన అక్కాచెల్లెళ్లకు అన్నలా.. ఒంటరి మహిళలకు తండ్రిలా.. ఆడబిడ్డలకు మేనమామలా.. అవ్వలకు పెద్దకొడుకులా.. కొండంత అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మనసారా ఆశీర్వదిస్తున్న యావత్ మహిళా లోకానికి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ ఆయన ట్వీట్ చేశారు.కల్యాణలక్ష్మి కేవలం పథకం కాదు? ఒక విప్లవం అని తెలిపారు. ఓవైపు భ్రూణహత్యలకు బ్రేక్ వేసిందని.. మరోవైపు బాల్యవివాహాలకు ఫుల్ స్టాప్ పెట్టిందని.. ఇంకోవైపు తల్లిదండ్రుల భారాన్ని దించే భరోసా అని పేర్కొన్నారు. పదిలక్షలకుపైగా ఆడబిడ్డల పెండ్లిళ్లు చేసిన మేనమామ సీఎం కేసీఆర్ అని కొనియాడారు. గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్లదూరం నడిచిన మహిళల కష్టాలను మిషన్ భగీరథతో శాశ్వతంగా తీర్చిన విజన్ ఉన్న ముఖ్యమంత్రి.. కేసీఆర్ అని అన్నారు. మన అంగన్వాడీలను, ఆశా కార్యకర్తలను వెవట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించి.. దేశంలోనే అత్యధిక పారితోషికాలు ఇచ్చి గౌరవప్రదంగా జీవించే అవకాశం కల్పించారన్నారు. ఆడబిడ్డల సంక్షేమంలో మనకు ఎదురులేదని.. మహిళా సాధికారతలో తెలంగాణకు తిరుగులేదని వ్యాఖ్యానించారు.

తెలంగాణలో జిల్లాకో గురుకుల.. రాష్ట్రంలో మరో 17 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలకు పర్మిషన్..

హైదరాబాద్, జూన్ 13:వెనుకబడిన వర్గాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసే సంకల్పంతో కేసీఆర్ సర్కార్ విశేష కృషి చేస్తోంది. తాజాగా 17 నూతన బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలను మంజూరు చేయడంపై మంత్రి గంగుల కమలాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఇవ్వాల (మంగళవారం) విడుదల చేసిన ప్రకటనలో వివరాలను వెల్లడిస్తూ రాష్ట్ర వెనుకబడిన వర్గాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలకు త్వరలోనే పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేస్తూ ఈ విద్యా సంవత్సరం నుండే తరగతుల ప్రారంభానికి సీఎం కేసీఆర్ ఆదేశాలతో అన్ని చర్యలు తీసుకుంటునారని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు.

గతంలో వర్గల్ కాలేజికి అదనంగా 2022 ? 23 విద్యా సంవత్సరంలో నూతనంగా 15 గురుకుల డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసుకొని క్లాసులను ప్రారంభించుకున్నామని, ఇందులో రెండు వ్యవసాయ డిగ్రీ కాలేజీలున్నాయని మంత్రి గంగుల తెలిపారు. తాజాగా జిల్లాకొక డిగ్రీ కాలేజీకి ముఖ్యమంత్రి అనుమతిస్తూ మరో 17 డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయడం బీసీలకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యం వైపు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయడానికి నిదర్శనమన్నారు. గత విద్యా సంవత్సరంలోనే నూతనంగా ఏర్పాటైన జిల్లాల్లో 33కొత్త గురుకులాల్ని సైతం ప్రారంభించామన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకకునెట్టేయబడ్డ బీసీల జీవితాల్లో స్వరాష్ట్ర సాధన అనంతరం కేసీఆర్ గారి సారథ్యంలో అన్నిరంగాల్లో స్వర్ణయుగం సాదిస్తున్నామన్నారు. గతంలో కేవలం 19 గురుకులాలు, 7000మంది విద్యార్థులకు మాత్రమే గురుకుల విద్య అరకొరగా అందుతుండేదని, కేసీఆర్ ప్రభుత్వం సకల హంగులతో, ప్రపంచస్థాయి నాణ్యతా ప్రమాణాలతో గురుకులాలను దశలవారీగా 261కి అనంతరం 310కి నేటి పెంపుతో ఏకంగా 327కు బీసీ గురుకులాలను పెంచిందన్నారు. బీసీ గురుకులాల్లో ప్రతీ ఏడు ఇంగ్లీష్ మీడియంలో చదివిన 1,68,000 పైచీలుకు వెనుకబడిన వర్గాల బిడ్డలు నేడు అన్ని పోటీపరీక్షల్లోనూ తమ సత్తా చాటుతూ తెలంగాణ కీర్తి పతాకను వినువీధుల్లో ఎగిరేయడం సంతోషంగా ఉందన్నారు.

దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న శుభతరుణంలో కేసీఆర్ సర్కార్ వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం వేల కోట్లను ఖర్చు చేస్తోందన్నారు మంత్రి గంగుల. 250 యూనిట్ల వరకూ రజకులకు, నాయీబ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అందజేస్తున్న ప్రభుత్వం తాజాగా చేతి వృత్తుల కులాలను ప్రోత్సహించడం కోసం లక్ష రూపాయల సహాయాన్ని అందజేస్తుందన్నారు.

మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం : మంత్రి తలసాని

హైదరాబాద్, జూన్ 13:ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్(ఓతినితిబబివతీ ఃజీశ్రీజీబజీనితి) పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఆయన మాట్లాడుతూ.. వైద్య రంగంలో ఆశ వర్కర్లు(ంబష్ట్రజీ లినీతీనవతీబ), గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంరక్షణ లో అంగన్‌వాడీ టీచర్లు(ంనిణజీనిలిజీటతి) అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాలు, స్థానిక సంస్థలు, చట్ట సభలలో మహిళలకు అవకాశాలు కల్పిస్తూ వారి హక్కులను కాపాడుతున్నట్లు చెప్పారు. తల్లి, పుట్టబోయే బిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు, పాలు, బాలామృతం వంటి పౌష్టికాహారం అందిస్తుందన్నారు.

రాష్ట్రం ఏర్పాటు తర్వాత అంగన్ వాడీల వేతనాన్ని మూడువందల శాతానికి పెంచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్ట్ అధికారి సునంద, నోడల్ అధికారి రాజేందర్, కార్పొరేటర్ దీపిక, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డీసీ ముకుంద రెడ్డి, సఖి కేంద్రం అధికారి అనితా రెడ్డి, యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ నీరజ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర సైబర్ నిందితుని అరెస్ట్

–రూ. 2 లక్షలు, 3 మొబైల్ ఫోన్స్, 6 సిమ్ కార్డ్స్, బ్యాంక్ పాస్ బుక్స్ స్వాధీనం

– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, జూన్ 13:(నేటినిజం ప్రతినిధి): అంతరాష్ట్ర సైబర్ నిందితుని అరెస్ట్ చేసి, రూ. 2 లక్షలు, 3 మొబైల్ ఫోన్స్, 6 సిమ్ కార్డ్స్, బ్యాంక్ పాన్ బుక్స్ స్వాధీనం చేసుకున్నట్లుజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం ఎస్పీ వివరాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూబీహార్ రాష్ట్రానికి చెందిన కుందన్ కుమార్ అనే వ్యక్తి తొమ్మిదవ తరగతి వరకు చదివి ఆ తర్వాత చదువు మానేసి ఇంటి వద్దనే ఉంటూ తన గ్రామంలో చాల మంది కంప్యూటర్ కోర్సు నేర్చుకుని ఆన్లైన్ ద్వారా మోసాలు చేసేవారని, వారి వద్ద బేసిక్ కంప్యూటర్ కోర్స్, ఆన్లైన్ గురించి నేర్చుకొని జల్సాలకు డబ్బులు సరిపోకపోవడంతో అమాయక ప్రజలను నమ్మించి మోసం చేసి వాళ్ళ వద్ద నుండి సులువుగా డబ్బులు కాజేసి విలసావంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకుని, గత ఆరు నెలల నుండి ఆన్లైన్ పేజిలో వివిధ రకాల సిమెంట్ కంపెనీల తప్పుడు వివరాలను, తప్పుడు టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ లను ఏర్పాటు చేసి, ఎవరైనా సిమెంట్ అవసరం ఉన్నవారు అట్టి వివరాలు చూసి ఫోన్ చేస్తే అట్టి అమాయక వ్యక్తుల నుండి తక్కువ రేటుకే సిమెంట్ ఇస్తానని వారి వద్ద నుండి డబ్బులు కాజేయాలని నిర్ణయించుకున్నాడని అన్నారు. ఈ క్రమంలో బిర్లా ఎ –సిమెంట్ కంపెనీ పేరుతో తప్పుడు వివరాలతో నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నమోదు చేసి సిమెంట్ అవసరం ఉన్నవారు ఆన్లైన్లో వెతికినప్పుడు ఆన్లైన్ పేజి నందు తప్పుగా నమోదు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004192877 కనపడే విధంగా ఏర్పాటు చేసాడని, అనుకున్న విధంగానే ఆన్లైన్లో పేజి లో నవోదు చేసిన 18004192877 కు 8500901402 అనే నెంబర్ నుండి ఫోన్ చేసి తన పేరు ఉత్తం అంజయ్య, రాజన్న సిరిసిల్లా జిల్లా, తెలంగాణ స్టేట్ అని తెలిపి, నాకు బిర్లా ఏ-1 కంపనీకి చెందిన నాన్ ట్రేడ్ సిమెంట్ 640 బస్తాలు కావాలని అడుగగా సరే పంపిస్తానని చెప్పుతాడన్నారు.

ఉత్తం అంజయ్యను మోసం చేయాలనే ఉద్దేశ్యంతో కుందాన్ తనయొక్క పాన్ కార్డు, జీఎస్టీ నెంబర్, తప్పుడు ధ్రువ పత్రలతో తీసుకున్న మొబైల్ నెంబర్ అయిన 8669473108 పంపుతాడని,ఆ తర్వాత రోజు మళ్ళి అతనికి నేను ఫోన్ చేసి, తప్పుడు ధ్రువ పత్రలతో తీసుకున్న మరొక మొబైల్ నెంబర్ అయిన 9775106429 హైదరాబాద్ బిర్లా కంపనీ అని చెప్పి, ఈ మొబైల్ నెంబర్ కు కాల్ చేయమని

చెప్పగా అంజయ్య ఈ నెంబర్ కు కాల్ చేసి నాకు బిర్లా ఏ –1 కంపనీకి చెందిన నాన్ ట్రేడ్ సిమెంట్ 640 బస్తాలు కావాలని అడుగుతాడని అన్నారు.

మే 9న ఉత్తం అంజయ్య ను 640 సిమెంట్ బస్తాలు పంపిస్తాను అందుకు రూపాయలు 1,69,600 లను నేను చెప్పిన బ్యాంకు అకౌంట్ లో వేయమని చెప్పి, నేను తప్పుడు ధ్రువ పత్రలతో తీసుకున్న కోటక్ మహీంద్రా బ్యాంకుకు చెందిన బ్యాంకు అకౌంట్ నెంబర్ ఉత్తం అంజయ్య కు పంపగా రూపాయలు 1,69,600 లను డిపాసిట్ చేస్తాడన్నారు. తర్వాత రోజు ఉత్తం అంజయ్య కుందాన్ ఫోన్ చేసి సిమెంట్ బస్తాలు ఎప్పుడు పంపిస్తావు అని అడుగగా 1000 సిమెంట్ బస్తాలు డబ్బులు కడితేనే సిమెంట్ బస్తాలు పంపిస్తాను అని కుందాన్ అంజయ్య తో చెప్పగా, మే 10న అంజయ్య మిగిలిన 340 సిమెంట్ బస్తాల డబ్బులను కోటక్ మహీంద్రా బ్యాంకుకు చెందిన బ్యాంకు అకౌంట్ రూపాయలు 95,400లను డి పాజిట్ చేస్తాడన్నారు.అంజయ్య సిమెంట్ బస్తాలు ఎప్పుడు పంపిస్తావని కుందాన్ ని అడుగగా ఇంకో 11000 రూపాయలను పంపిస్తే సిమెంట్ బస్తాలు పంపుతానని అంటాడని, దీంతో అంజయ్య మోసపోయినని గ్రహించి

మే 5న వీర్నపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా సిఐ మోగిలి ఆధ్వర్యంలో సైబర్ సెల్ ఎస్ఐ జునైద్, ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుల్ నయుమ్ లతో స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి ఆధునిక సాంకేతికత ఆధారంగా బీహార్ రాష్ట్రంలోని నలంద జిల్లా చమర్ గ్రామంలో ఉన్నాడని తెలుసుకొని అక్కడికి వెళ్ళి జూన్ 12న సాయంత్రం బీహార్ లో అరెస్ట్ చేసి నిందితుని తీసుకరవడం జరిగిందన్నారు. నిందుతుని వద్ద నుండి 2,00,000 రూపాయలు,మూడు మొబైల్ ఫోన్స్,6 సిమ్ కార్డ్స్, బ్యాంక్ పాన్ బుక్స్ స్వాధీనం చేయడం జరిగిందన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎల్లారెడ్డిపేట్ సిఐ మోగిలి పాల్గొన్నారు.

ద్వారకలో బలమైన గాలులు.. ఎగిసిపడుతున్న అలలు

అహ్మదాబాద్, జూన్ 13: బిపర్‌జాయ్ తుఫాన్ గుజరాత్ తీరం దిశగా వెళ్తోంది. దీంతో ద్వారకలో బలమైన గాలులు వీస్తున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా మారడంతో పెద్ద ఎత్తున్న అలలు ఎగిసిపడుతున్నాయి. పోరుబందర్‌తో పాటు ద్వారక జిల్లాల్లో గాలి వేగం పుంజుకుంటు న్నట్లు ఐఎండీ డైరక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు.

ఆ జిల్లాల్లో గాలి వేగం గంటకు 75 కిలోమీటర్లు ఉన్నట్లు ఆయన చెప్పారు. గుజరాత్‌లోని కచ్ ప్రాంతంతో పాటు పాకిస్థాన్‌లోని కరాచీ తీర ప్రాంతం మధ్య బిపర్‌జాయ్ తుఫాన్ గురువారం తీరం దాటే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

తీరం వెంట ఉన్న సుమారు 8 వేల మందిని ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

కచ్, జామ్‌నగర్, మోర్బీ, గిర్ సోమనాథ్, పోరుబందర్, ద్వారక జిల్లాల్లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండనున్నది. ఆ జిల్లాల్లో భారీ వర్ష సూచన ఉంది.

గాలి వేగం కూడా శక్తివంతంగా మారే ఛాన్సు ఉన్నట్లు తెలిపారు. జూన్ 15వ తేదీన దాదాపు 150 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశాలు ఉన్నట్లు ఐఎండీ తెలిపింది. ఆ ఈదురుగాలుల వల్ల నష్టం భారీ స్థాయిలో ఉండే ఛాన్సు ఉందని ఐఎండీ డైరెక్టర్ తెలిపారు.

వారసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం

–వికలాంగురాలైన ఏడేళ్ల బాలికపై గుర్తు తెలియని వ్యక్తి అత్యాచారం

హైదరాబాద్ జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : వారసిగుడ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. మంచంపై ఉన్న వికలాంగురాలైన ఏడేళ్ల బాలికపై ఓ గుర్తు తెలియని వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఆదివారం మధ్యాహ్నం సికింద్రాబాద్‌లోని వికలాంగురాలు నివాసంలో ఎవరు లేనిది చూసి గుర్తు తెలియని వ్యక్తి ఈ దారుణానికి ఒడి కట్టినట్టు తెలుస్తోంది. ఆ సమయంలో బాలిక తల్లి సమీపంలో ఉన్న కిరాణా షాప్ కి వెళ్ళింది.సుమారు 30 నిమిషాల తర్వాత కిరాణా షాప్ నుంచి బాలిక తల్లి ఇంటికి చేరుకుంది.

కుమార్తె లోపలి వస్త్రంపై రక్తపు మరకలను తల్లి గమనించింది. వెంటనే బాలికను ఆసుపత్రికి తరలించింది. అత్యాచారం జరిగిందన్న అనుమానంతో ఆసుపత్రి వర్గాలు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఆసుపత్రికి చేరుకుని విచారణ చేపట్టారు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోక్సో చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద వారసిగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దారుణానికి ఓడిగట్టిన నిందితుని కోసం పోలీసులు గాలిస్తున్నారు. సమీపంలో ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. అనుమానితులను ఆరా తీస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి కన్నుమూత

హైదరాబాద్ జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి కన్నుమూశారు. గచ్చిబౌలి ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ రోజు తెల్లవారు జామున 5 గంటల ప్రాంతంలో దయాకర్ రెడ్డి తుది శ్వాస విడిచారు.

గత కొంతకాలంగా కాన్సర్ వ్యాధితో దయాకర్ రెడ్డి బాధపడుతున్నారు. మూడుసార్లు టీడీపీ తరపున కొత్తకోట దయాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. అమరచింత నుంచి రెండుసార్లు మక్తల్ నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు

. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి గాను దయాకర్ రెడ్డి పనిచేశారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి మృతి పట్ల మంత్రి సింగిరెడ్డి నిరంజన్?రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. దయాకర్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. దయాకర్ రెడ్డి మృతిపై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రగ్భ్రాంతికి గురయ్యారు.

దయాకర్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. దయాకర్‌రెడ్డి మృతి పట్ల తెలంగాణా టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు. దయాకర్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని కోరుతున్నట్లు డీకే అరుణ ఓ ప్రకటనలో వెల్లడించారు.

ప్రముఖ నటుడు కజాన్ ఖాన్ గుండెపోటుతో మృతి

హైదరాబాద్ జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పలు చిత్రాల్లో విలన్ పాత్రల్లో నటించి మెప్పించిన కజాన్ ఖాన్ సోమవారం రాత్రి గుండెపోటుతో మరణించాడు.గత కొన్ని రోజులుగా చిత్ర పరిశ్రమలో వరుస విషాదాలు చోటు చేసుకుంటున్నాయి.

పలువురు ప్రముఖులు ఒకరి తర్వాత ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికే సీనియర్ నటుడు శరత్ బాబు సహా 'ఆర్ఆర్ఆర్' నటుడు రీ స్టీవెన్ తదితరులు మరణించి అభిమానుల్ని

ఉక్రెయిన్‌లో మానవీయ, పర్యావరణ సంక్షోభం రానుందా..!

24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన రష్యా–ఉక్రెయిన్ యుద్ధం 470 రోజులు దాటుతూ ఏడాదిన్నర కాబోతున్న తరుణంలో, రోజు రోజుకు తీవ్ర రూపం దాల్చి భీకరంగా కొనసాగుతూ యుద్ధ నీతిని మంటగలిపి మానవత్వాన్ని మాయం చేస్తూ సాగుతున్న విషయం మనకు తెలుసు. దక్షిణ ఉక్రెయిన్ ప్రాంతంలోని నైపర్ నదిపై 68–ఏండ్ల క్రితం నిర్మితమైన "కఖోవ్కా డ్యామ్" జూన్ 06, 2023న పేల్చివేయబడడంతో రానున్న రోజుల్లో ఉక్రెయిన్ ప్రజానీకం అత్యంత ప్రమాదకర మానవీయ, పర్యావరణ సంక్షోభంలోకి నెట్టబడినట్లు నిపుణుల అభిప్రాయాలతో స్పష్టం అవుతున్నది. ప్రస్తుతం రష్యా సైన్యం అధీనంలో ఉన్న ఉక్రెయిన్‌లోని 2,000 చదరపు కిలోమీటర్ల నీటి సంపద కలిగిన అతి పెద్దదైన డ్యామ్‌గా కఖోవ్కా జలాశయానికి పేరుంది. డ్యామ్ పేలిపోవడంతో లోతట్టు ప్రాంతాలకు చెందిన 20,000లకు పైగా సామాన్య జనం నిరాశ్రయులై ఆవాసాలు, రహదారులు, 55,000 హెక్టార్ల అడవులు/హరిత క్షేత్రాలు, ముఖ్యమైన చిత్తడి నేలలు, మౌళిక వసతుల నిర్మాణాలను క్షణాల్లో కోల్పోవలసి వచ్చింది. కఖోవ్కా డ్యామ్ పేలక ముందు 19 ఘనపు కిమీ నీటి నిలువ ఉండగా నేడు కొద్దిపాటి నీరు మాత్రమే మిగిలి ఉంది. దాదాపు 7 లక్షల ఉక్రెయిన్ వాసులకు తాగు నీరందిస్తున్న డ్యామ్ పేలిపోవడంతో సమీప నగరాలైన ఖెర్సన్, మర్ఖనెట్స్, పొక్రోవ్ లాంటివి తాగు నీటి తీవ్ర కొరతను ఎదుర్కోనున్నాయి. కరెంటు, తాగు నీరు, ఆహారం దొరక్క ప్రజలు నిత్యం అలమటిస్తున్నారు.

రష్యా – ఉక్రెయిన్ యుద్ధ నష్టం:

24 ఫిబ్రవరి 2022 నుంచి నేటి వరకు 9000ల వరకు సామాన్యుల మరణాలు, 15000లకు పైగా గాయపడడం జరిగింది. ఉక్రెయిన్ సైన్యంలో 20,000 మరణాలు, 1,30,000 మంది గాయపడ్డారు. రష్యా సైనికుల్లో 66,300 మరణాలు, 2,31,700 మంది గాయాలపాలవు అయ్యారు.

జీవవైవిధ్యానికి తీవ్ర ముప్పు:

డ్యామ్ పేలడంతో రానున్న రోజుల్లో/ఏండ్లలో సాగు, తాగు నీటికి కరువు ఏర్పడనుంది. డ్యామ్ పేలిన తరువాతి క్షణాల్లో ప్రవహించిన తీవ్ర వరదలకు పంటలు పూర్తిగా కొట్టుకుపోవడం, నేలపై ఉన్న సారవంతమైన మట్టి పొరలు కొట్టుకు పోవడంతో భవిష్యత్తులో అనేక ఏండ్లపాటు పంటలు పండడం ప్రశ్నార్థకంగా మారనుందని పర్యావరణం నిపుణులు అంచనా వేస్తున్నారు. క్షణాల్లో భయంకర వరదలు రావడంతో దాదాపు 1,60,000 జీవరాశులు, 20,000 పక్షిజాతుల మనుగడ సంక్షోభంలో పడిందని తెలుస్తున్నది. కఖోవ్కా డ్యామ్‌లోని అనేక జాతుల చేపలు, ఇతర జలచరాలు వరదలో కొట్టుకుపోయి సముద్ర లవణ జలంలో కలవడంతో అవి చనిపోవచ్చని విచారం వ్యక్తం చేస్తున్నారు. జీవవైవిధ్యం దెబ్బతినడంతో పర్యావరణ విపత్తు అంచున దక్షిణం ఉక్రెయిన్ నిలబడి ఉందని హెచ్చరిస్తున్నారు.

ప్రమాదంలో అణువిద్యుత్ కేంద్రం:

డ్యామ్ పేల్చివేత వల్ల యూరోప్‌లోని అతి పెద్ద న్యూక్లియర్ పవర్ ప్లాంట్ 'జపోరిజియా' కఖోవ్కా జలాశయం (150 కిమీ దూరంలో ఉన్నందున) ప్రమాదంలో పడిందని కూడా ఆవేదన వ్యక్తం అవుతున్నది. గత 8 నెలల క్రితమే మూసివేసిన ప్లాంట్‌కు అవసరమైన నీరు దొరకని దుస్థితి వచ్చింది. రష్యా పేల్చి వేసి ఉండవచ్చని నమ్ముతున్న వేళ వరదల్లో డ్యామ్ జలాలు కలుషితమై రానున్న రోజుల్లో తాగు నీటి కొరతతో పాటు తీవ్ర అనారోగ్యాలు కూడా రానున్నాయని తెలుస్తున్నది.

పర్యావరణ విపత్తుగా మారిన దక్షిణ ఉక్రెయిన్ జలాశయ పేల్చి వేతతో రానున్న ఏండ్లలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనున్నారని, నేటికైనా పుతిన్ పుట్టించిన యుద్ధానికి శాశ్వత పరిష్కారం దొరకాలని, మానవీయ విత్తులు నాటాలని కోరుకుందాం. ఇరుపక్షాలు చర్చలకు సుముఖత వ్యక్తం చేస్తూ, ఉభయులకు ఆమోదయోగ్యమైన పరిష్కారం దిశగా నడవాలని కోరుకుందాం. యుద్ధంలో ఎవరు గెలిచినా ఇరుపక్షాలు ఊహించలేనంత ఆస్తి, ప్రాణ నష్టాలను చవి చూసింది. ఓటమితో కృంగి పోవడం ఒకరి వంతు అయితే గెలిచి గాయాలను తలుచుకుంటూ బాధ పడడం మరొకరి వంతు అవుతుందని తెలుసు కోవాలి. యుద్ధం వినాశన కారణమని, శాంతియుత సహజీవనమే ఉత్తమమని నమ్ముదాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణానికి అనూహ్య స్పందన

–కేఎస్ ఆర్టీసీకి రూ.1,40,22,898 చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం

బెంగళూరు జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్) కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణానికి అనూహ్య స్పందన లభించింది. తొలిరోజు ఆదివారం 5,71,023 మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. బెంగళూరు తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం 1 నుంచి అర్ధరాత్రి 12 గంటల దాకా ప్రయాణించినట్టు అధికారులు వెల్లడించారు. వీరి ప్రయాణాల ద్వారా రూ.1,40,22,898 రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్లకు చెల్లించాల్సి ఉంది. కేఎస్ఆర్టీసీలో 1.93 లక్షల మంది ప్రయాణించగా రూ.58.16 లక్షలు, బీఎంటీసీలో 2.01లక్షల మంది మహిళలు ప్రయాణించగా రూ.26.19 లక్షలు, కల్యాణ కర్ణాటకలో 53,623 మంది ప్రయాణించగా రూ.19.70 లక్షలు, వాయువ్య కర్ణాటకలో 1.28 లక్షలమంది ప్రయాణించగా రూ.36.17 లక్షలుగా నిర్ణయించారు.

ఏయు వి సి ప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్రి వేణుమాధవ్

విశాఖపట్నం జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పి వి జి డి ప్రసాద్ రెడ్డిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జ్ కర్రి వేణుమాధవ్ దేవి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 25న 50 సంవత్సరాల బీసీ ఉద్యమ నేత జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమా చార శాఖ బీసీ సంక్షేమ సినిమాటో గ్రఫీ శాఖ మాత్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ బీసీ సంఘాల ఆధ్వర్యంలో స్వర్ణ కంకణ ధారణ కార్యక్రమానికి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా కర్రి వేణుమాధవ్ మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సమగ్ర జనాభా గణనలో కుల గణన జరగాలని డిమాండ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు సమగ్ర కుల గణన జరగటానికి ఆమోదం తెలిపి జీవో తెప్పించిన మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ స్వర్ణ కంకణ ధారణ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల్లోని బీసీ ఉద్యమ నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. విసి గారిని కలిసిన వారిలో చిట్టూరి సర్వేశ్వరరావు (తాతాజీ) రాజు ఉన్నారు

అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై విచారణ.. తదుపరి విచారణ 19కి వాయిదా

–తన కేసును తానే వాదించుకున్న సునీత

న్యూ ఢిల్లీ జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : నేడు జగన్ బాబాయి వైఎస్ వివేకా కేసులో వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

తదుపరి విచారణ 19కి వాయిదా పడింది. సీనియర్ల లాయర్ల వాదనలను వినబోమని కోర్టు చెప్పడం వల్ల తన కేసును సునీతారెడ్డి తానే వాదించుకున్నారు. సీనియర్ లాయర్ల వాదనలు విననందున సీబీఐకి నోటీసులు జారీచేసే విషయాన్ని ధర్మాసనం పట్టించుకోలేదు. అదనపు డాక్యుమెంట్లు దాఖలు చేయడానికి సునీతారెడ్డికి సుప్రీంకోర్టు అవకాశం ఇచ్చింది. వివేకానందరెడ్డి హత్య కేసులో హైకోర్టు అవినాష్ రెడ్డికి ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును సునీత ఆశ్రయించిన విషయం తెలిసిందే. న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం విచారణ నిర్వహించింది.

రేవంత్ రెడ్డి సక్సెస్.. బీఆర్ఎస్‌కు బిగ్ షాక్..

– కేసీఆర్ అత్యంత సన్నిహితుడు కూచాడి శ్రీహరిరావు రాజీనామా..

హైదరాబాద్ జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయ్. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ నేతల జంపింగ్‌లు ఎక్కువయ్యాయి. ఏ పార్టీలో అయితే తమకు ప్రాధాన్యత ఉంటుందో.. ఎక్కడైతే టికెట్ దక్కే ఛాన్స్ ఉంటుందో అని లెక్కలేసుకుని కండువాలు మార్చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల నుంచి అధికార పార్టీలోకి వెళ్తున్నారంటే ఓ లెక్కుంటుంది.. కానీ అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీలోకి వెళుండటంతో బీఆర్ఎస్‌లో అసలేం జరుగుతోందో తెలియని పరిస్థితి నెలకొందని అధిష్టానం తలలు పట్టుకుంటోందట. ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు బీఆర్ఎస్‌కు బైబై చెప్పేసి కాంగ్రెస్ బీజేపీలో చేరిపోగా.. ఆ జాబితాలోకి మరికొందరు నేతలు చేరిపోతున్నట్లుగా తాజాగా అందుతున్న సమాచారాన్ని బట్టి చూస్తే తెలుస్తోంది. ఆయన.. కీలక నేత, ఉద్యమకారుడు కావడంతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఇదే చర్చ నడుస్తోంది. బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పిన ఆ కీలక నేత మరెవరో కాదు తెలంగాణ ఉద్యమకారుడు కూచాడి శ్రీహరిరావు. ఈయన సీఎం కేసీఆర్ అత్యంత సన్నిహితుడిగా.. మంత్రి కేటీఆర్‌తోనూ దగ్గరి సంబంధాలు కలిగిన నేత. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి రాజకీయ శిష్యుడిగా శ్రీహరికి పేరుంది. ఉద్యమకాలంలో ఉమ్మడి ఆదిలాబాద్‌లోని పశ్చిమ ప్రాంతానికి సారథ్యం వహించిన ఈయన.. 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీచేసి గట్టిపోటీ ఇచ్చారు. అయితే.. 2018 ఎన్నికల టైమ్‌లో అధిష్టానం, కేటీఆర్ సూచనతో పోటీచేయకుండా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి మద్దతుగా నిలిచి గెలిపించారు. ఇన్నిరోజులుగా అంతా బాగానే ఉన్నా ఈ మధ్యే ఇంద్రకరణ్ రెడ్డితో శ్రీహరిరావుకు అస్సలు పడట్లేదు. కొన్ని అంతర్గత కారణాల దృష్ట్యా అటు మంత్రితో.. ఇటు పార్టీకి దూరమవుతూ వచ్చారు. ఇన్నాళ్లు పార్టీలో అసంతృప్తిగానే పార్టీలో ఉన్న శ్రీహరి.. ఎన్నికలు సమీపిస్తుండటంతో అనుచరులు, కార్యకర్తల ఒత్తిడి మేరకు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు.

నిర్మల్ జిల్లా కేంద్రంలో అనుచరులు, ముఖ్య నేతలతో కూచాడి కీలక సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్‌లో పరిస్థితి ఇలా ఉంది..? అధిష్టానం పట్టించుకోవట్లేదు.. ఏ పార్టీలోకి వెళితే మంచిది..? అని అనుచరులతో శ్రీహరి చర్చించారు. కాంగ్రెస్‌లో చేరితే బాగుంటుందని అనుచరులు ఆయనకు చెప్పినట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం. సమావేశం అనంతరం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఉద్యమంలో ముందుండి పోరాడినప్పటికీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సరైన గుర్తింపు రాలేదని శ్రీహరి ఆవేదన వ్యక్తం చేశారు. రెండుసార్లు గెలిచిన బీఆర్ఎస్ ప్రజలను వంచించిందని.. ఇలాంటి మోసాలు చూడటం ఇష్టం లేక రాజీనామా చేస్తున్నాని ప్రకటించారు. అంతేకాదు.. ఆఖరిలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని శ్రీహరి ఆకాంక్షించారు. అంటే కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు చెప్పకనే చెప్పేశారన్న మాట.

రేవంత్ ఆహ్వానంతోనే..?

కాంగ్రెస్‌లో చేరాలని శ్రీహరికి.. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి గత నెలలోనే ఆహ్వానం పంపారు. ఇందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినప్పటికీ ముహూర్తం ఖరారు చేసుకోలేదు. వాస్తవానికి కర్ణాటక ఎన్నికల తర్వాత అధికారపార్టీలో ఎవరైతే అసంతృప్తులు ఉంటారో వారందర్నీ సంప్రదించి.. ఆహ్వానించే పనిలో రేవంత్ రెడ్డి బిజిబిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే శ్రీహరికి ఆహ్వానం పంపడం.. ఇవాళ ఆయన రాజీనామా చేయడం జరిగింది. అంటే.. రేవంత్ రెడ్డి మంత్రాంగం ఫలించిందన్న మాట. శ్రీహరి కాంగ్రెస్‌లో ఎప్పుడు చేరతారో.. చేరాక ఈయనకు పార్టీలో ఏ మాత్రం ప్రాధాన్యత ఉంటుందో తెలియాలి మరి.

బిపర్‌జాయ్ తుఫానుకు సంసిద్ధతను సమీక్షించిన శ్రీ సర్బానంద సోనోవాల్

న్యూఢిల్లీ, జూన్ 13:ఉత్తర అరేబియా సముద్రంలో సంభవించిన సైక్లోన్ బిపర్‌జాయ్ జూన్ 15న గుజరాత్ తీరం దాటే అవకాశము ండటంతో తుఫానుకు సంబంధించిన సంసిద్ధతను సమీక్షించేందుకు అధికారులతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద్ సోనోవాల్ అధ్యక్షత వహించారు. బలహీన ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు క్షేమంగా ఉండేలా చూసేందుకు సాధ్యమైన చర్యలు అన్నీ తీసుకోవలసిందిగా శ్రీ సోనోవాల్ సమావేశం సందర్భంగా ఆదేశించారు.

జీవితాలను, పర్యావరణాన్ని కాపాడేందుకు ఐఎండి డిజిఎస్, ఇతర అధికారులు జారీ చేసిన సూచనలను ఖచ్చితంగా పాటించడమే కాక, అవసరమైన రక్షణ, ఆశ్రయం, పునరావాసం అందించడానికి అన్ని ముందస్తు జాగ్రత్తలు/ నివారణ చర్యలు, ఉపశమనానికి సంబంధించిన ఏర్పాట్లను సకాలంలో జరగేలా చూసుకోవాలని ఆయన అన్నారు.

కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయవలసిందిగా డిజి షిప్పింగ్, ఆయా రేవులను, సంబంధిత అధికారులను శ్రీ సోనోవాల్ ఆదేశించారు. ఎస్ ఐటిఆర్ ఇపి ప్రాంతంలోని అన్ని రేవులు తుఫానుకు సంబంధించిన సమాచారాన్ని,దాని నుంచి కాపడేందుకు తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు తాజా పరచాలని ఆయన అన్నారు.

అమర వీరుల కుటుంబాలను ఆదుకోవాలి

–ప్రభుత్వానికి గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ విజ్ఞప్తి

గద్వాల జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. మంగళవారం గద్వాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగా ణ ఉద్యమంలో 369 మంది మలిదశలో 1200 మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. మానవత దృక్పథంతో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అమరవీరుల కుటుంబాలకు గౌరవ పెన్షన్ ప్రకటించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేయాలని కోరారు. అమరవీరుల కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఉద్యోగం కల్పించాలని సీఎం కెసిఆర్ ను కోరారు

భారతదేశంలోని 550 పార్లమెంటరీ నియోజకవర్గాలలో ఉధంపూర్-దోడా పార్లమెంటరీ నియోజకవర్గం అత్యంత అభివృద్ధి చెందిన నియోజకవర్గాలలో ఒకటి అని డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జూన్ 13:కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్ ఉ టెక్నాలజీ;పీఎంవో, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు, అణుశక్తి మరియు అంతరిక్ష శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ దేశంలోని 550 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో 'ఉదంపూర్-దోడా-కతువా' పార్లమెంటరీ నియోజకవర్గం అత్యంత అభివృద్ధి చెందిన నియోజకవర్గమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో గత తొమ్మిదేళ్లలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధి 9 సంవత్సరాల సేవా కార్యక్రమం సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ ఉధంపూర్ లో మీడియాతో మాట్లాడారు.

మీడియాను ఉద్దేశించి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఉధ్ వ్ంపూర్-దోడా-కతువా పార్లమెంటరీ నియోజకవర్గం భారతదేశంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో కూడిన మూడు వైద్య కళాశాలలను కలిగి ఉన్న ఏకైక నియోజకవర్గం మరియు ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ంఎఎఓ) కూడా ఈ నియోజకవర్గంలోనే ఉంది. అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో భారతదేశంలో అత్యుత్తమ నియోజకవర్గం.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఈ నియోజకవర్గం భారతదేశంలో మరియు ప్రపంచంలోనే 'ఊదా విప్లవం' జన్మస్థలంగా పేరు తెచ్చుకుంది, ఇది జే అండ్ కే లోనే కాకుండా దేశవ్యాప్తంగా అగ్రి-టెక్ స్టార్ట్-అప్‌లకు జన్మనిచ్చింది. ఈ పార్లమెంటరీ నియోజకవర్గానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్టార్టప్ ఉద్యమంలో ఉన్నతం గా ఎదగటానికి అన్ని అవకాశాలు ఉన్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

ఈ నియోజకవర్గంలో గత కొన్నేళ్లుగా జరుగుతున్న వివిధ మౌలిక సదుపాయాల అభివృద్ధిని గురించి వివరిస్తూ, డాక్టర్ జితేంద్ర సింగ్, ఈఫిల్ టవర్ కంటే ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ సొరంగం, ప్రపంచంలోనే అత్యంత పొడవైన రోడ్డు సొరంగం వంటి దేశంలోనే అద్భుతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈ నియోజకవర్గంలో ఉన్నాయి.

ఈ నియోజకవర్గంలో రహదారి మరియు రవాణా అభివృద్ధి పరంగా, డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, కత్రా నుండి ఢిల్లీకి వందే-భారత్ ఎక్స్‌ప్రెస్, ఉత్తర భారతదేశంలో మొట్టమొదటి కేబుల్-స్టేడ్ బ్రిడ్జ్ అటల్ సేతు, కీరియన్-గంద్వాల్ వద్ద జే అండ్ కే యొక్క మొదటి అంతర్-రాష్ట్ర వంతెన, ఉత్తర భారతదేశంలోని మొదటి ఎక్స్‌ప్రెస్ రోడ్ కారిడార్ ఢిల్లీ నుండి కతువా మీదుగా కత్రా వరకు, లఖన్‌పూర్-బానీ-బాసోహ్లి-దోడా నుండి చత్తర్‌గాలా టన్నెల్ మీదుగా కొత్త జాతీయ రహదారి వంటి రహదారి మరియు రవాణా మార్గాలు ఇతర నియోజకవర్గాలతో పోలిస్తే ఈ నియోజకవర్గ అత్యుత్తమ అభివృద్ధికి దారితీసింది. ఈ నియోజకవర్గంలో ఉన్న ఉధంపూర్ జిల్లా పీ ఎం జీ ఎస్ వై కింద రోడ్ల నిర్మాణంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

డాక్టర్ జితేంద్ర మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి అత్యాధునిక ప్రాజెక్ట్ ఇంటర్ మోడల్ స్టేషన్ కత్రా వద్ద ఏర్పాటుతో, ఈ నియోజకవర్గంలో శ్రీ మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్రాన్ని సందర్శించే యాత్రికుల ప్రయాణ అనుభూతిని మెరుగుపరచడమే కాకుండా ఈ నియోజకవర్గ ప్రజలకు ఉపాధి, వాణిజ్యం తదితర పరంగా అనేక అవకాశాలు మెరుపుతాయి.

స్వచ్ఛ తీర్థం వైపు సాగుతున్న - అమర్‌నాథ్ యాత్ర

న్యూఢిల్లీ, జూన్ 13:యాత్రికులకు పరిశుభ్రమైన, వ్యర్థ రహిత వాతావరణాన్ని నిర్ధారించడానికి, "స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0" కింద పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. పరిశుభ్రత, బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్మూలనను ప్రోత్సహించే స్వచ్ఛమైన పారిశుద్ధ్య సౌకర్యాలపై అవగాహనా ప్రచారాలతో పాటు బలమైన వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థను అమలు చేయడం జరుగుతోంది. ఈ చర్యలు అమర్‌నాథ్ యాత్రకు చెందిన పరిశుభ్రతా ప్రమాణాలను గణనీయంగా పెంచాయి. భక్తులకు పర్యావరణ స్పృహతో కూడిన తీర్థయాత్రగా మార్చాయి. దక్షిణ కాశ్మీర్ లోని అమర్ నాథ్ యాత్రలోని పవిత్ర గుహను ప్రతి సంవత్సరం జూలై, ఆగస్టు నెలల్లో పెద్ద సంఖ్యలో భక్తులు సందర్శిస్తారు. ఇది గణనీయమైన వ్యర్థాల ఉత్పత్తికి దారి తీస్తుంది. తీర్థయాత్ర పవిత్రతను కాపాడుకోవడానికి వీలుగా వ్యర్థ పదార్థాల నిర్వహణకు సమర్థవంతమైన వ్యూహాలు రూపొందించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

2022 లో అమర్‌నాథ్ యాత్ర సందర్భంగా, ఆ మార్గంలో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచేందుకు మొత్తం 127 మరుగుదొడ్లు, 119 మూత్రశాలలతో పాటు, 40 చోట్ల స్నానాలు చేయడానికి, పట్టణ స్థానిక సంస్థలు (యు.ఎల్.బి.లు) తగిన ఏర్పాటు చేసి నిర్వహించాయి. అదనంగా, ఈ యాత్ర కోసం, యు.ఎల్.బి.లు మరో 780 మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేసి, నిర్వహించాయి. వంద శాతం వ్యర్థాల సేకరణను సాధించడం కోసం యు.ఎల్.బి. లు ప్రతి రోజూ జంట కంపార్ట్‌మెంట్లు ఉండే 10 వాహనాలను ఉపయోగించాయి. అదేవిధంగా, వ్యర్థాలను వేరు చేసేందుకు వీలుగా, అన్ని శిబిరాల వద్ద 145 జంట డబ్బాలను కూడా ఏర్పాటు చేశారు. మహిళల మరుగుదొడ్ల వద్ద పారిశుధ్య వ్యర్థాలను పారవేయడానికి వీలుగా ప్రత్యేకంగా నల్లటి చెత్త బుట్టలను ఉంచారు. గత ఏడాది యాత్రలో దాదాపు 150 మెట్రిక్ టన్నుల తడి చెత్త, 130 మెట్రిక్ టన్నుల పొడి చెత్త, 10 నుంచి 12 మెట్రిక్ టన్నుల వరకు ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అయ్యాయి. ఈ విధంగా, ఈ యాత్రలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తొలగించడానికి వీలుగా, యు.ఎల్.బి.లు, ప్రతి రోజు, 14 డి-స్లడ్జింగ్ వాహనాలతో పాటు, అత్యవసర పరిస్థితుల కోసం అదనపు వాహనాలను కూడా సిద్ధంగా మోహరించారు. యు.ఎల్.బి. ల ద్వారా మొత్తం 2,596 కిలో లీటర్ల కలుషిత జలాలను విజయవంతంగా తొలగించి, దూరంగా తరలించారు.

పరిశుభ్రత, పారిశుధ్యాన్ని నిర్వహించడం కోసం, యాత్రీకులు బస చేసే ప్రాంతాలు, వాటి ప్రక్కనే ఉన్న రహదారులు, ఇతర సంస్థల వద్ద, యు.ఎల్.బి. లు 231 మంది పారిశుద్ధ్య కార్మికులను మోహరించాయి. ఈ కార్మికులకు తగిన యూనిఫారాలు, పి.పి.ఈ. కిట్లు, చేతి తొడుగులు, గమ్ బూట్లు, మాస్కులు, చీపుర్లు అందించడం జరిగింది.

యాత్రీకులు బస చేసే ప్రాంతాల్లో, టి.యు.ఎల్.ఐ.పి. (ది అర్బన్ లెర్నింగ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్) కార్యక్రమంలో భాగంగా, పెద్ద సంఖ్యలో స్వచ్ఛాగ్రహీలను మోహరించారు. వారు మొత్తం శుభ్రత, పారిశుద్ధ్యాన్ని పర్యవేక్షించారు. ఘన వ్యర్థాల సేకరణ, విభజనలను సులభతరం చేశారు. ఎస్.యు.పి.లను ఉపయోగించకూడదని సూచిస్తూ, స్వచ్ఛతా సందేశాన్ని వ్యాప్తి చేశారు. మరుగుదొడ్లు, లంగర్లు, శిబిరాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలపై, క్యూ.ఆర్. కోడ్ ల ద్వారా, టి.యు.ఎల్.ఐ.పి. స్వచ్ఛాగ్రహీలు యాత్రికుల నుండి అభిప్రాయాలను సేకరించారు. యాత్రికుల కోసం ప్రత్యేకంగా సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేశారు. అమర్ నాథ్ యాత్రలో భాగంగా, తీర్థయాత్ర అనుభూతిని మెరుగుపరచడానికి అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.

సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణను నిర్ధారించే లక్ష్యంతో, జమ్మూ-కశ్మీర్ ప్రాంతంలో ఉన్న 10 యు.ఎల్.బి. లలో 9 ఘన వ్యర్థాల నిర్వహణ సౌకర్యాలను 2023 మే, 12వ తేదీన ప్రారంభించడం జరిగింది. ముఖ్యంగా, వీటిలో మూడు యు.ఎల్.బి. లు, ఖాజిగుండ్, సుంబల్, గందేర్ బల్ యాత్ర మార్గంలో ఉన్నాయి. ఈ సౌకర్యాల ద్వారా రోజుకు 40 టన్నుల వరకు వ్యర్థాలను సేకరించి, తరలించడం జరుగుతుంది. ప్రతి కేంద్రంలో పొడి వ్యర్థాల సేకరణ సదుపాయం ఉంది. ఈ కేంద్రాల్లో సేకరించిన వ్యర్థాలను వేరు చేయడం, చిన్న చిన్న ముక్కలు చేయడం, కట్టలు కట్టడం వంటి సౌకర్యాలు ఉన్నాయి. తడి వ్యర్థాలను సేంద్రీయ ఎరువులుగా మార్చడానికి వీలుగా తగిన గుంతలను ఏర్పాటు చేయడం కూడా జరిగింది. 2023 అమర్‌నాథ్ యాత్రకు సంబంధించిన సన్నాహాకాల్లో భాగంగా, ఇతర కార్యక్రమాలతో పాటు, ముందుగా నిర్మించిన మరుగుదొడ్లను కొనుగోలు చేయడం, సాధనాలు, క్రిమిసంహారకాలు, మొక్కల సేకరణ, అదనపు పారిశుద్ధ్య సిబ్బంది నియామకం, ఎక్కువ మంది స్వచ్ఛగ్రహీలను నిమగ్నం చేయడం, యాత్ర ప్రారంభానికి ముందే యాత్రీకులు బస చేసే ప్రాంతాలు, యాత్ర మార్గాలను శుభ్రం చేయడం, డి-స్లడ్జింగ్ సెప్టిక్ ట్యాంకుల ఏర్పాటు, పారిశుద్ధ్య బృందాలను ఏర్పాటు చేయడం, నోడల్ అధికారులను నియమించడం వంటి అనేక అదనపు చర్యలు చేపట్టడం జరిగింది. స్వచ్ఛ అమర్ నాథ్ యాత్ర ద్వారా, స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 మొత్తం తీర్థయాత్ర అనుభవాన్ని మ

ఆరోగ్య మంత్రిత్వ శాఖకు చెందిన కొవిన్ పోర్టల్ డేటా గోప్యత పూర్తిగా సురక్షితం

న్యూఢిల్లీ, జూన్ 13:దేశంలో కొవిడ్ వ్యాక్సినేషన్ పొందిన లబ్ధిదారుల డేటా లీకయిందంటూ కొన్ని మీడియా నివేదికలు పలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో తెలిపాయి. ఈ నివేదికలు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు చెందిన కో-విన్ పోర్టల్ నుండి కొవిడ్ వ్యాక్సినేషన్ పొందిన లబ్ధిదారుల డేటా లీకయిందని తెలిపాయి.

టెలిగ్రామ్ (ఆన్‌లైన్ మెసెంజర్ అప్లికేషన్) బాట్‌ని ఉపయోగించి టీకాలు వేసిన వ్యక్తుల వ్యక్తిగత డేటా యాక్సెస్ చేయబడుతోందని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ట్విట్టర్‌లోని కొన్ని పోస్ట్‌లు క్లెయిమ్ చేశాయి. బాట్ కేవలం ఒక లబ్ధిదారుని మొబైల్ నంబర్ లేదా ఆధార్ నంబర్‌ను పాస్ చేయడం ద్వారా వ్యక్తిగత డేటాను తెలుసుకోగలదని నివేదించబడింది.

ఇలాంటి నివేదికలన్నీ ఎలాంటి ఆధారం లేనివని తప్పుడు స్వభావంతో కూడినవని స్పష్టం చేశారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖకు చెందిన కొవిన్ పోర్టల్‌లో డేటా గోప్యతకు తగిన రక్షణలతో పూర్తిగా సురక్షితం. ఇంకా కొవిన్ పోర్టల్‌లో వెబ్ అప్లికేషన్ సెక్యూరిటీ లాగ్ ఎగ్జామినర్ యాంటీ-డిడిఓఎస్,ఎస్ఎస్ఎల్/టీఎస్ఎస్ రెగ్యులర్ వల్నరబిలిటీ అసెస్‌మెంట్, ఐడెంటిటీ ఆ యాక్సెస్ మేనేజ్‌మెంట్ మొదలైన వాటితో భద్రతా చర్యలు ఇందులో ఉన్నాయి. ఓటీపీ ప్రామాణీకరణ-ఆధారిత డేటా యాక్సెస్ మాత్రమే అందించబడుతుంది.కొవిన్ పోర్టల్‌లోని డేటా భద్రతను నిర్ధారించడానికి అన్ని చర్యలు తీసుకోబడ్డాయి మరియు తీసుకోబడుతున్నాయి.

కొవిన్ ఎంఓహెచ్ఎఫ్‌డబ్ల్యూ ద్వారా అభివృద్ధి చేయబడింది మరియు యాజమాన్యంలో ఉంది మరియు నిర్వహించబడుతుంది. కొవిన్ అభివృద్ధికి మరియు విధాన సమస్యలపై నిర్ణయం తీసుకోవడానికి టీకా నిర్వహణపై ఒక సాధికార బృందం (ఈజివిఏసి) ఏర్పాటు చేయబడింది. మాజీ సిఈఓ నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్‌హెచ్ఏ), ఈజివిఏసి అధ్యక్షత వహించింది. ఇందులో ఎంఓహెచ్ఎఫ్‌డబ్ల్యూ మరియు ఎంఇఐటివై సభ్యులు కూడా ఉన్నారు.

కొవిన్ అధీకృత వినియోగదారు-ప్రామాణికమైన లాగిన్ ఆధారాలతో వ్యాక్సినేటర్ టీకాలు వేసిన లబ్ధిదారుల వ్యక్తిగత స్థాయి డేటాను యాక్సెస్ చేయవచ్చు. కానీ అధీకృత వినియోగదారు కోవిన్ సిస్టమ్‌ను యాక్సెస్ చేసిన ప్రతిసారి కొవిన్ సిస్టమ్ ట్రాక్ చేస్తుంది ఆ రికార్డ్ చేస్తుంది.

ఏపిఐ ఆధారిత యాక్సెస్ - కొవిన్ ఏపిఐల యొక్క అధీకృత యాక్సెస్‌ను అందించిన మూడవ పక్షం అప్లికేషన్‌లు లబ్ధిదారుల ఓటీపీ ప్రమాణీకరణ ద్వారా మాత్రమే టీకాలు వేసిన లబ్ధిదారుల వ్యక్తిగత స్థాయి డేటాను యాక్సెస్ చేయగలవు.

వయోజన వ్యాక్సినేషన్ కోసం పుట్టిన సంవత్సరం (వైఓబి) మాత్రమే క్యాప్చర్ చేయబడుతుంది. అయితే మీడియా పోస్ట్‌లలో బాట్ పుట్టిన తేదీని (డిఓబి) పేర్కొన్నట్లు క్లెయిమ్ చేసినట్లు తెలుస్తోంది.

ఓటీపీ లేకుండా డేటాను సంగ్రహించగల పబ్లిక్ ఏపిఐలు ఏవీ లేవని కొవిన్ అభివృద్ధి బృందం ధృవీకరించింది. పైన పేర్కొన్న వాటికి అదనంగా డేటాను భాగస్వామ్యం చేయడానికి ఐసిఎంఆర్ వంటి మూడవ పక్షాలతో భాగస్వామ్యం చేయబడిన కొన్ ఏపిఐలు ఉన్నాయి. అటువంటి ఏపిఐకి కేవలం ఆధార్ మొబైల్ నంబర్‌ని ఉపయోగించి కాల్ చేయడం ద్వారా డేటాను పంచుకునే ఫీచర్ ఉందని నివేదించబడింది. అయినప్పటికీ ఈ ఏపిఐ కూడా చాలా నిర్దిష్టంగా ఉంటుంది మరియు కొవిన్ అప్లికేషన్ ద్వారా వైట్-లిస్ట్ చేయబడిన విశ్వసనీయ ఏపిఐ నుండి మాత్రమే అభ్యర్థనలు ఆమోదించబడతాయి.

ఈ సమస్యను పరిశీలించి నివేదిక సమర్పించాల్సిందిగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఈఆర్‌టి-ఇన్)ని అభ్యర్థించింది. వీటికితోడు కొవిన్ ప్రస్తుత భద్రతా చర్యలను సమీక్షించడానికి అంతర్గత కసరత్తు ప్రారంభించబడింది.

సిఈఆర్‌టి-ఇన్ తన ప్రారంభ నివేదికలో టెలిగ్రామ్ బాట్ కోసం బ్యాకెండ్ డేటాబేస్ కొవిన్ డేటాబేస్ ఏపిఐలను నేరుగా యాక్సెస్ చేయడం లేదని సూచించింది.

హిమాచల్ ప్రదేశ్‌లో ఉద్యానవనాల అభివృద్ధి కోసం వి130 మిలియన్ రుణంపై సంతకాలు చేసిన భారతదేశం, ఏడీబీ

న్యూఢిల్లీ, జూన్ 13: హిమాచల్ ప్రదేశ్‌లో ఉద్యానవనాల అభివృద్ధి కోసం వి130 మిలియన్ రుణంపై భారతదేశం,ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) సంతకాలు చేశాయి. దీని ప్రకారం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వ్యవసాయ ఉత్పాదకత ఎక్కువ చేయడానికి , నీటి పారుదల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి, ఉద్యానవన వ్యవసాయ వ్యాపారాలను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ఆసియా అభివృద్ధి బ్యాంకు కృషి చేస్తాయి.

రుణ ఒప్పందంపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ రజత్ కుమార్ మిశ్రా, ఆసియా అభివృద్ధి బ్యాంకు ఇండియా రెసిడెంట్ మిషన్ కంట్రీ డైరెక్టర్ టేకో కొనిషి సంతకాలు చేశారు.

హిమాచల్ ప్రదేశ్ సబ్‌ట్రాపికల్ హార్టికల్చర్, ఇరిగేషన్ వాల్యూ అడిషన్ ప్రాజెక్ట్ కింద కార్యక్రమాలు అమలు జరుగుతాయి.

రుణ ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత మాట్లాడిన శ్రీ రజత్ కుమార్ మిశ్రా ఇప్పటివరకు వాతావరణ పరిస్థితులపై ఆధారపడి సాగిన హిమాచల్ ప్రదేశ్‌లోని దక్షిణ ప్రాంతాలలో ఉపఉష్ణమండల ఉద్యానవనాలను మెరుగుపరచడం, పంటల వైవిధ్యం, వాతావరణ అనుకూలత, రాష్ట్ర గ్రామీణ ప్రాంతాల్లో మరింత ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించడం లక్ష్యంగా కార్యక్రమం అమలు జరుగుతుందని తెలిపారు. రంగంతో దేశ అభివృద్ధి సాధించి, ఆహార భద్రత కల్పించడానికి అవకాశం కలుగుతుందన్నారు.

ఏడీబీ సమకూర్చే నిధులతో ఈ ప్రాజెక్టు 200 హెక్టార్లలో ఉపఉష్ణమండల ఉద్యానవన అభివృద్ధికి కృషి జరుగుతుంది. నీటి వినియోగానికి సంబంధించి ఏడీబీ రూపొందించిన వాటర్ యూజర్ అసోసియేషన్ ముసాయిదా చట్టం ప్రయోగాత్మకంగా అమలు జరుగుతుంది' అని టేకో కొనిషి తెలిపారు.

రాష్ట్రంలోని బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కాంగ్రా, మండి, సిర్మౌర్, సోలన్ ఉనా జిల్లాల్లో లోకనీనం 15,000 వ్యవసాయ కుటుంబాలకు ప్రాజెక్టు వల్ల ప్రయోజనం కలుగుతుంది. వాతావరణ మార్పుల ప్రభావం, నీటిపారుదల సౌకర్యాలు లేకపోవడం, అడవి జంతువుల దాడుల వల్ల జరుగుతున్న పంట నష్టం కారణంగా ఈ కుటుంబాలు వ్యవసాయం చేయడం మానేశారు లేదా వారి వ్యవసాయ ప్రాంతాలను తగ్గించు కున్నారు. ప్రాజెక్టు ద్వారా 15,000 వ్యవసాయ కుటుంబాల ఆదాయం పెంచి ఆరి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రాజెక్టు కింద చర్యలు అమలు చేస్తారు.

నూతన జల వనరుల పథకాలు అమలు చేయడం, ప్రస్తుతం పనిచేస్తున్న జల వనరుల పథకాల పనితీరు మెరుగుపరచడం లాంటి చర్యల ద్వారా 6,000 హెక్టార్ల సాగుభూమిలో వ్యవసాయ నీటిపారుదల, నీటి నిర్వహణ మెరుగు పరచడానికి చర్యలు అమలు చేస్తారు. జల శక్తి విభాగం (జల వనరుల శాఖ), ఉద్యాన వన శాఖ కలిసి స్మూక్ష జల వనరుల వినియోగం ద్వారా జల వినియోగదారుల సంఘాల సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి చర్యలు అమలు చేస్తాయి. ఉపఉష్ణమండల ఉద్యానవన మార్కెట్‌లను రైతులకు అందుబాటులోకి తేవడానికి ప్రాజెక్టు ద్వారా చర్యలు అమలు జరుగుతాయి. సామూహిక వ్యవసాయ విధానం ద్వారా రైతులు వ్యవసాయ కార్యక్రమాలు చేపట్టడానికి సంఘాలను నెలకొల్పుతారు. జిల్లా వ్యాప్తంగా రైతుల సహకార సంఘాలు ఏర్పాటు చేస్తారు. రైతుల ఆదాయం పెంచడానికి దోహద పడే విధంగా రైతు ఉత్పత్తి సంస్థ ఏర్పాటు అవుతుంది. 1/5/2018-ంఆ:.ఎఎ ఎ/67997/2023 ఉపఉష్ణమండల ఉద్యానవన మార్కెట్‌లను రైతులకు అందుబాటులోకి తీసుకు రావడానికి చర్యలు అమలు జరుగుతాయి. వ్యవసాయ వ్యాపార ప్రోత్సాహం, క్రమబద్ధీకరణ,ప్యాకేజింగ్ సౌకర్యాలు, నిల్వ , సేకరణ కేంద్రాలు వంటి విలువ-జోడింపు సౌకర్యాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు అమలు జరుగుతాయి.

మొక్కల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ ఉపఉష్ణమండల ఉద్యాన నర్సరీ సౌకర్యాల ఆధునీకరణకు ప్రాజెక్టు ద్వారా చర్యలు అమలు చేస్తారు. లబ్ధిదారులకు అవసరమైన సమాచారం, వ్యవసాయ సలహాలు అందించి నిర్వహణ కోసం డిజిటల్ వ్యవసాయ -టెక్నాలజీ వ్యవస్థల అభివృద్ధికి ప్రాజెక్టు కింద చర్యలు అమలు జరుగుతాయి.

మహిళలు, తల్లి బిడ్డల సంక్షేమమే సమాజ ప్రగతికి తొలిమెట్టు - జడ్పీ చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి

-మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టింది

-ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి

సంగారెడ్డి, జూన్ 13 (నేటినిజం ప్రతినిధి): మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి, మహిళల సాధికారికతకు ముఖ్యమంత్రి కెసిఆర్ పాటుపడుతున్నారని జడ్పీ చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్స్ లో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమం కోసం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రగతి నివేదికను సభకు వచ్చిన మహిళలకు సిడిపిఓ రేణుక వివరించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ కు సంబంధించి రూపొందించిన సిడిని ప్రదర్శించారు. మహిళ శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖల ద్వారా గర్భిణీలు బాలింతలు, లోప పోషణ ఉన్న బిడ్డలకు ఏ విధమైన సేవలు అందుతున్నాయన్నది లబ్ధి పొందిన లబ్ధిదారులు తమ అనుభవాలను సభలో తెలియజేశారు. గర్భం దాల్చిన నాటి నుండి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పలు సదుపాయాలను, ప్రభుత్వ ఆసుపత్రి లో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను, తమకు ఏ విధంగా లబ్ధి చేకూరింది అన్న విషయాలను విడమర్చి చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న ఆయా సేవలను అందరూ వినియోగించుకోవాలని, మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం, పుట్టబోయే బిడ్డల గురించి సూక్ష్మంగా ఆలోచించే ముఖ్యమంత్రి ఉండడం మన అదృష్టం అని అన్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని, అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి మహిళ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్తుంద న్నారు. ప్రభుత్వం మహిళలకు సదవకాశం కల్పిస్తున్నదని, 9 సంవత్సరాలకు ముందు మహిళల పరిస్థితి ఏ విధంగా ఉంది? ఇప్పుడు ఏ విధంగా ఉందన్నది ప్రతి మహిళా బేరీజు వేసుకోవాలన్నారు. మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తూ పలు విధాల సహకరిస్తున్నారని, ఆశాలు, అంగన్వాడీల శ్రమను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం వారి వేతనాలు పెంచి ప్రోత్సహించిందన్నారు. మహిళలను పారిశ్రామిక రంగంలో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి దేశంలోనే విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మహిళల రక్షణ, భద్రత, నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తూ, వారి ఉన్నతికి తోడ్పాటు నందిస్తుందన్నారు. ప్రతి కుటుంబంలోని ఆడపిల్లలు చదువుకునేలా మంచి అవకాశాలు ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. షీ టీమ్స్ ఏర్పాటుతో మహిళలు స్వేచ్ఛగా నిర్భయంగా చదువుకోవడానికి, ఉద్యోగాలకు వెళ్తున్నారన్నారు. గృహ హింసకు గురవుతున్న వారికి భరోసా, సఖి కేంద్రాల ద్వారా మనోధైర్యాన్నిస్తూ అండదండగా ఉంటుందన్నారు. గతంలో ఇలాంటి ప్రభుత్వాలను చూడలేదని, మహిళా సాధికారతను ప్రోత్సహిస్తు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎంకు అందరి దీవెనలు ఉండాలని కోరారు. రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు సమచితస్థానం కల్పించిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మహిళలను అన్ని విధాల గౌరవిస్తూ అన్ని రంగాలలో ప్రోత్సహిస్తుందన్నారు.

రాష్ట్రంలో గుణాత్మకమైన మార్పు రావాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ పలు సంస్కరణలు చేశారని అన్నారు. ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, బోదకాలు వ్యాధిగ్రస్తులకు ఎక్కడా పింఛన్లు ఇస్తలేరని, తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఇస్తున్నారన్నారు. మహిళలు అంది వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నతంగా ఎదగాలని ఆశించారు. డిఆర్ఓ నగేష్ మాట్లాడుతూ మహిళలకు ప్రతి దశలోనూ ప్రభుత్వం అండగా ఉందన్నారు. తెలంగాణ ఆచరిస్తుంది, దేశం అనుసరిస్తుందని, తెలంగాణకు ఏ రాష్ట్రం సాటి రాదన్నారు. ఆర్డిఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలను 21 రోజులు పండగ వాతావరణంలో జరుపు కుంటున్నామని, ఇది తెలంగాణ సాధించిన గొప్ప విజయమన్నారు. దశాబ్ది ఉత్సవ పండుగలో ప్రతిరోజు సంతోషంగా ప్రజలు పాల్గొంటున్నారన్నారు. ప్రభుత్వం మీద, వ్యవస్థ మీద మీకున్న నమ్మకం అభిమానానికి ధన్యవాదాలు అని అన్నారు. కుటుంబంలో స్త్రీ చదువుకుని సామాజికంగా బలీయంగా ఉండాలన్న ధ్యేయంతో మహిళలు అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేలా తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు, వర్కర్లను, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలను సన్మానించారు. ఐకెపి మహిళ సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రేణుక, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ లతా, డిసిసిబి వైస్ చైర్మన్ మాణిక్యం, సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపిటీసీలు, సర్పంచులు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మెడికల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు ఎంపీడీవోలు, ఐకెపి మహిళా సంఘాల మహిళలు, మహిళా ఉద్యోగులు, సెర్ఫ్ ఉద్యోగులు, పోలీసులు, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజధాని ఢిల్లీతో సహా ఉత్తరాది రాష్ట్రాల్లో భూప్రకంపనలు

న్యూ డిల్లీ జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్):ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో మంగళవారం భూకంపం సంభవించింది. దేశ రాజధాని సహా పరిసర ప్రాంతాలైన పంజాబ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో మధ్యాహ్నం 1:30 గంటల ప్రాంతంలో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 5.4గా నమోదైనట్లు అధికారులు తెలిపారు.జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లా గందో భలేసా గ్రామానికి 18 కి లోమీటర్ల దూరంలో 30 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో ఢిల్లీ, పంజాబ్ సహా ఉత్తరాది ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. రాజధానిలో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల లో నుంచి ఒక్కసారిగా బైటకి పరుగులు తీశారు. పాకిస్థాన్ లాహోర్ లోనూ భూమి కంపించింది.

ఉపాధి కల్పన కోసం ప్రైవేటు రంగంతో అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసిన మాజీ సైనికోద్యోగుల సంక్షేమ విభాగం

న్యూఢిల్లీ,జూన్ 13:రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన మాజీ సైనికోద్యోగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని డైరెక్టొరేట్ ఆఫ్ జనరల్ రీసెటిల్మెంట్ (డిజిఆర్),కు, ఎం/ఎ స్ కోటాక్ మహీంద్ర లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లు 12 జూన్ 2023న న్యూఢిల్లీలో ఒక అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశాయి. రక్షణ సేవలలోని గౌరవ మాజీ సైనికులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కార్పొరేట్ కంపెనీలను, మాజీ సైనికులను ఒక సామాన్య వేదికపైకి తెచ్చేందుకు డిజిఆర్, కార్పొరేట్ల మధ్య అవగాహన ఒప్పం దం ప్రయత్నిస్తోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ (పునరావాసం) మేజర్ జనరల్ శరద్ కపూర్ మాట్లాడుతూ, ఈ భాగస్వావ్యం పరిశ్రమ, కార్పొరేట్‌లకు తమ మాజీ సైనికులను మరింత ప్రత్యక్షంగా కనిపించేలా చేయడమే కాక నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించ డంతో పాటుగా తమ మాజీలకు గౌరవ ప్రదమైన ప్రత్యామ్నాయ వృత్తిని అందించడం వంటి లక్ష్యాలను సాధించడంలో సాయపడుతుందని పేర్కొన్నారు.

అరేబియా సముద్రంలో ఏర్పడిన 'బైపార్జోయ్' తుఫానును ఎదుర్కోవడానికి జరిగిన సంసిద్ధత ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 13:కేంద్ర మంత్రివర్గ కార్యదర్శి శ్రీ రాజీవ్ గౌబా అధ్యక్షతన ఈరోజు సమావేశం అయిన జాతీయ సంక్షోభ నిర్వహణ కమిటీ (ఎన్ సీఎంసీ) అరేబియా సముద్రంలో ఏర్పడిన 'బిపార్జోయ్' తుఫానును ఎదుర్కోవడానికి జరిగిన సంసిద్ధత ఏర్పాట్లను సమీక్షించింది. గుజరాత్ ప్రభుత్వం, కేంద్ర మంత్రిత్వ శాఖలు/ఏజెన్సీల సంసిద్ధత ఏర్పాట్లను కమిటీ సమీక్షించింది.

తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా ఏర్పడిన అత్యంత తీవ్రమైన తుఫాను 'బిపార్జోయ్' ప్రస్తుత స్థితి గురించి కమిటీకి భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ (ఐఎండీ) వివరించారు. ఇది 14వ తేదీ ఉదయం వరకు ఉత్తరం వైపు కదులుతుంది. , ఆ తర్వాత ఉత్తర-ఈశాన్య దిశగా కదులుతూ సౌరాష్ట్ర, కచ్ అనుకుని ఉన్న పాకిస్తాన్ తీరాలను మాండ్వి (గుజరాత్), కరాచీ (పాకిస్తాన్) మధ్య జాఖౌ పోర్ట్ (గుజరాత్) సమీపంలోని జూన్ 15 మధ్యాహ్నానికి తీరాన్ని దాటే అవకాశం ఉంది. అత్యంత తీవ్ర తుపానుగా 'బిపార్జోయ్'తీరాన్ని దాటే సమయంలో గంటకు 125 నుంచి 135 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ తెలిపారు.

తుఫాన్ తీరాన్ని దాటే అవకాశం ఉన్న ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను రక్షించడానికి స్థానిక పరిపాలన యంత్రాంగం తీసుకుంటున్నచర్యలను కమిటీకి గుజరాత్ ప్రధాన కార్యదర్శి వివరించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించామని, సముద్రంలో ఉన్న వారిని వెనక్కి రావాలని ఆదేశిస్తూ సూచనలు జారీ చేశామని తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 21,000 పడవలను తీరంలో నిలిపివేశారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ఏర్పాటు చేశారు. ప్రజలను తరలించడానికి సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. తగిన పెట్టర్లు, విద్యుత్ సరఫరా, మందులు, అత్యవసర సేవలను సిద్ధంగా ఉంచారు. ఎస్‌డిఆర్ఎఫ్‌కు చెందిన 10 బృందాలను మోహరిస్తున్నారు.

నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డిఆర్ఎఫ్) ఇప్పటికే 12 బృందాలనుపంపింది. మరో 3 అదనపు బృందాలను గుజరాత్‌లో సిద్ధంగా ఉంచారు. అవసరమైతే తుపాను ప్రభావిత ప్రాంతాలకు తరలించడానికి అదనంగా 15 బృందాలను సిద్ధం చేశారు. ,అరకోణం (తమిళనాడు), ముండ్లి (ఒడిశా), బటిండా (పంజాబ్) వద్ద సిద్ధంగా ఉన్న బృందాలను స్వల్ప నోటీసులో విమానాల ద్వారా ప్రభావిత ప్రాంతాలకు తరలిస్తారు. . కోస్ట్ గార్డ్, ఆర్మీ నేవీ కి చెందిన సహాయ బృందాలను సిద్ధం చేశారు. ఓడలు, విమానాలను కూడా సిద్ధంగా ఉంచారు.పరిస్థితిని ఎదుర్కోవడానికి గుజరాత్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు సహకరించడానికిఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, కోస్ట్ గార్డ్ సిబ్బందిని రంగంలోకి దించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ బృందాలు సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపడతాయి. మారిటైమ్ బోర్డు ద్వారా డీజీ షిప్పింగ్ హెచ్చరికలు, సలహాలు జారీ చేస్తున్నారు. ఆఫ్‌షోర్ చమురు క్షేత్రాల పరిస్థితిని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నారు. గుజరాత్‌లోని ఆఫ్‌షోర్ కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బందిని తక్షణమే వెనక్కి రప్పించడానికి ఆదేశాలు జారీ అయ్యాయి. . ప్రధాన ఓడరేవులు కాండ్లా,ముంద్రాలను అప్రమత్తం చేశారు. నివారణ చర్యలు అమలు చేయాలని ఇతర ఓడరేవులకు కూడా ఆదేశాలు జారీ అయ్యాయి.

సంసిద్ధత చర్యలు సమీక్షించిన శ్రీ రాజీవ్ గౌబా కేంద్ర సంస్థలు,గుజరాత్ ప్రభుత్వం సమన్వయంతో పనిచేసి సహాయ, పునరావాస కార్యక్రమాలు అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ప్రాణ నష్టం లేకుండా, సాధ్యమైనంత తక్కువగా ఆస్తి నష్టం ఉండేలా చూసేందుకు చర్యలు అమలు కావాలన్నారు. విద్యుత్,టెలికాం వంటి మౌలిక సదుపాయాలకు నష్టం జరగకుండా చూడాలని, ఒకవేళ నష్టం జరిగితే, సాధ్యమైనంత తక్కువ సమయంలో సౌకర్యాలు పునరుద్ధరించాలని అన్నారు.

సముద్రంలో ఉన్న మత్స్యకారులను వెనక్కి పిలిపించాలని, తుఫాను తీరం దాటే లోపు ప్రమాదకర ప్రాంతాల నుంచి ప్రజలను సకాలంలో తరలించేలా చూడాలని శ్రీ రాజీవ్ గౌబా అన్నారు. అన్ని కేంద్ర సంస్థలు సిద్ధంగా ఉన్నాయని, సహాయానికి అందుబాటులో ఉంటాయని గుజరాత్ ప్రభుత్వానికి ఆయన హామీ ఇచ్చారు.

ఈ సమావేశానికి గుజరాత్ చీఫ్ సెక్రటరీ, కేంద్ర హోం కార్యదర్శి, రైల్వే బోర్డు ఛైర్మన్ సీఈఓ , పౌర విమానయాన, విద్యుత్, ఓడరేవులు, నౌకా రవాణా,జలమార్గాల మంత్రిత్వ శాఖ, మత్స్యశాఖ, టెలికాం డీజీ , ఎన్డి ఎంసీ సభ్య కార్యదర్శి , వాతావరణ శాఖ, ఎన్డిఆర్ఎఫ్ డీజీ, కోస్ట్ గార్డ్ డీజీ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

జి 20 నాల్గవ విద్యా వర్కింగ్ గ్రూప్ సమావేశం జన్ భాగీదారి ఈవెంట్

న్యూఢిల్లీ, జూన్ 13:విద్యా మంత్రిత్వ శాఖ 2023 జూన్ 19 నుండి 21 వరకు మహారాష్ట్రలోని పూణేలో "ఫౌండేషన్ అక్షరాస్యత ,సంఖ్యా జ్ఞానాన్ని నిర్ధారించడం, ప్రత్యేకించి మిశ్రమ అభ్యాసం సందర్భంలో"అనే ఇతివృత్తంతో నాల్గవ, చివరి ఎడ్యుకేషన్ వర్కింగ్ గ్రూప్ (ఇడిడబ్ల్యుజి) సమావేశాన్ని నిర్వహించనుంది. 2023 జూన్ 22 న విద్యా మంత్రుల స్థాయి సమావేశంతో ఇది ముగుస్తుంది.

ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కె.సంజయ్ మూర్తి, పాఠశాల విద్య - అక్షరాస్యత శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ కుమార్ , స్కిల్ డెవలప్‌మెంట్ - ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కార్యదర్శి శ్రీ అతుల్ కుమార్ తివారీ ఈ రోజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రానున్న జి 20 నాల్గవ ఎడ్యుకేషన్ వర్కింగ్ గ్రూప్ సమావేశం, మినిస్టీరియల్ మీటింగ్, జన్ భాగీదారీ కార్యక్రమాలు , పుణేలో జరగబోయే ముందస్తు కార్యక్రమాల గురించి వివరించారు.

మునుపటి సమావేశాల మాదిరిగానే, ప్రధాన ఇడిడబ్ల్యుజి సమావేశానికి ముందు సదస్సు జరుగుతుందని, ఇది ఫౌండేషన్ అక్షరాస్యత , సంఖ్యా శాస్త్రాల ప్రాధాన్య ప్రాంతంపై ఆధారపడి ఉంటుందని శ్రీ సంజయ్ మూర్తి తెలియజేశారు. ప్రస్తుతానికి స్పెయిన్, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, అమెరికా, యూఏఈ, సౌదీ అరేబియా, చైనా, యూకే దేశాలన్నీ ఈ సెమినార్ అంశంపై ఆసక్తి కనబరిచాయని, ప్యానలిస్టులుగా పాల్గొంటాయని తెలిపారు. జీ20 ఇడిడబ్ల్యుజి సమావేశానికి ముందస్తుగా ఉన్నత విద్యా శాఖ జూన్ 16న పుణెలో

ఏపీలో విస్తరించిన రుతుపవనాలు.. అంతంతమాత్రంగానే వర్షాలు

విశాఖపట్నం జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాయలసీమ లోని పుట్టపర్తి వరకు సోమవారం నైరుతి రుతువవనాల విస్తరించాయి. తమిళనాడు లో మిగిలిన ప్రాంతాలు, కర్ణాటక, కొంకణ్, ఏపీలో కొన్ని ప్రాంతాలు, బంగాళాఖాతంలో అనేక ప్రాంతాలు, పశ్చిమబెంగాల్, సిక్కిం, బిహార్‌లలో కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించినట్టు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలో దక్షిణ కోస్తాలోని శ్రీహరికోట వరకూ ఆదివారం నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. అయితే రుతుపవనాలు ప్రవేశించిన ప్రాంతాల్లో స్వల్పంగా తప్ప విస్తారంగా వర్షాలు కురవడం లేదు. కొద్ది ప్రాంతాలను రుతుపవనాలు తాకినా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత, వడగాడ్పులు కొనసాగుతున్నాయి.సోమవారం 46 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 184 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంలో 44.8 డిగ్రీలు, పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ, వీరఘట్టంలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంగళవారం 43 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 266 మండలాల్లో వడగాడ్పులు, బుధవారం 56 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 294 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో పలుచోట్ల తీవ్ర వడగాడ్పులు, తరువాత మూడు రోజులు వడగాడ్పులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కాగా సోమవారం కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమలో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

15న తీరం దాటనున్న అసాధారణ తుఫాన్

తూర్పుమధ్య అరేబియా సముద్రంలో గల అసాధారణ తుఫాన్ 'బిపర్‌జాయ్' వాయువ్యంగా పయనించి సోమవారం సాయంత్రానికి గుజరాత్ లోని పోరుబందర్‌కు 310 కిలోమీటర్లు నైరుతిగా కేంద్రీకృతమై ఉంది. ఇది ఈనెల 14వ తేదీ వరకు ఉత్తరంగా, తరువాత ఉత్తర ఈశాన్యంగా పయనించి అతి తీవ్రతుఫాన్‌గా బలహీనపడి 15వ తేదీ ఉదయం సౌరాష్ట్ర-కచ్, పాకిస్థాన్ మధ్య తీరం దాటనున్నది. తీరం దాటే సమయంలో గంటకు 125 నుంచి 135, అప్పుడప్పుడు 150 కి.మీ. వేగంగా బలమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గుజరాత్ తీర ప్రాంతంలో పెనుగాలులు వీస్తాయని, భారీవర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

రక్తదానములో స్త్రీల పాత్ర

- లిల్లీ మేరి , అసిస్టెంట్ ప్రొఫెసర్ & ప్రిన్సిపాల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, సిద్దిపేట.

హైదరాబాద్ జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అత్యవసర పరిస్థితుల్లో మరొకరి ప్రాణం పోసేది రక్తదానం. దీనిని కృత్రిమంగా ఉత్పత్తి చేయడం సాధ్యపడదు. రక్తదానం ఒక పవిత్ర కార్యమే. పోయిన ప్రాణాలను మనము ఎలాగో తీసుకురాలేము. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడే ప్రాణాలను ఒక్కోసారి సాటి మనిషి రక్తముతో కాపాడగల ము. ఇది రక్త దానము తోనే సాధ్యం. పుట్టినరోజులు, పెళ్లిరోజులు చేసుకుంటూ బంధుమిత్రులకు విందు ఇవ్వడం కంటే ఇలాంటి రోజులలో రక్తదానం చేయడం గొప్ప సంతృప్తినిస్తుంది. అయితే దురదృష్టవశాత్తు రక్తదానంపై ప్రజలలో ఇంకా సరైన అవగాహన లేదు. ఎన్నో అపోహలు వెంటాడుతున్నాయి. ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

రక్తదానం విషయంలో స్త్రీ పురుషుల అన్న తేడా లేదు. ఇద్దరూ రక్తదానానికి అర్హులే. అయితే కారణాలు ఏమైతేనేం రక్తదానం విషయంలో ఒక్క మన దేశంలోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా కూడా స్త్రీలు కొంతవరకు ముందుకు రావటం లేదు. ప్రపంచంలో జరుగుతున్న మొత్తం రక్తదానం లో ప్రస్తుతం పురుషుల వాటా దాదాపు 70 శాతం గా ఉంది. మన దేశంలో కూడా స్త్రీలు ఆశించిన స్థాయిలో ముందుకు వచ్చి రక్తదాన ఉద్యమంలో పాల్గొనడం లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ జూన్ 2021 లో ప్రకటించిన గణాంకాల నిర్వహించడం ద్వారా మెరుగైన ఆధారంగా మన దేశంలో రక్త దానము పురుషుల ద్వారా 70 శాతం, స్త్రీల ద్వారా 30 శాతం జరుగుతుంది. అంటే స్త్రీలు రక్తదానం లో చాలా తక్కువ సంఖ్యలో పాల్గొంటున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, యువత ముందుకు వచ్చి రక్తదానం పై అవగాహన కార్యక్రమా లు ఫలితాలను చూస్తున్నాము.ఈ పరిస్థితి ఇలా ఉంటే ప్రపంచంలోని దాదాపు 13 దేశాలలో స్త్రీలు చేసిన రక్తదానం, పురుషుల రక్తదాన స్థాయిని మించి పోయింది. ఉదాహరణకు స్త్రీల రక్తదానం జింబాబ్వేలో 54.9 శాతముగా, ఫ్రెంచ్ పాలినేషియాలో 51.6 శాతముగా, ఖీవజూబీఎత్రీతిఇ మోల్డోవా లో 71%, జార్జియాలో 57.2% న్యూజిలాండ్ లో 51.6% గా, అమెరికాలో 50.1% గా ఎస్టోనియాలో 50.2%, అజర్బైజాన్ లో 59.8% గా ఉంది. ఈ దేశాలలో రక్తదానం విషయంలో స్త్రీలు చూపిస్తున్న చొరవ, ఉత్సాహాన్ని ప్రపంచంలోని పలు దేశాలు ఆదర్శంగా తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా మనదేశంలో ఈ విషయం లో ఉన్న అపోహలను తొలగించడం ద్వారానే ఫలితాలు లభిస్తాయి అని చెప్పాలి. మన దేశములో రక్తదాన ఉద్యమంలో మహిళలు ఆశించినస్థాయిలో పాల్గొనకపోవడనికి ఒక కారణం రక్తహీనత. మన దేశంలోని అనేక సామాజిక వర్గాలలోని స్త్రీలు రక్తహీనత అనే సమస్యను ఎదుర్కొంటున్నారు. దీనికి కొంత వరకు కుటుంబ పరంగా వస్తున్న సాంప్రదాయాలు కూడా ఒక కారణంగా చెప్పాలి. ఎలాగంటే, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబంలోని సభ్యులందరూ భోజనం చేసిన తర్వాతే స్త్రీలు ఆ మిగిలిన అడుగుబొడుగు ఆహారాన్ని తీసుకోవటం మనం గమనిస్తాం. అలాగే పిల్లల విషయంలో కూడా అబ్బాయిలకు ఇచ్చినంత ప్రాధాన్యం అమ్మాయిలకు ఇవ్వకపోవటం నేటికీ కొన్ని వర్గాలలో కొనసాగుతూ ఉన్నది. ఈ సమస్యల వల్ల కూడా సరైన పోషకాహారం స్త్రీలకు అందకపోవటం వల్ల రక్తహీనత అనే సమస్య కలుగుతున్నది.స్త్రీలలో ప్రకృతికి సంబంధించిన మరో అంశం కూడా రక్తహీనతకు దారి తీస్తున్నది. స్త్రీల నెలసరి లో రక్తం కోల్పోవడం కూడా రక్తహీనతకు దారి తీస్తున్నది. అలాగే ప్రసవ సమయంలో స్త్రీలు దాదాపు 700 మిల్లీ లీటర్ల వరకు రక్తాన్ని కోల్పోతున్నట్లు నివుణులు తున్నారు.ఇలాంటి కారణాలు ఉన్నప్పటికీ పురుషులతో పాటు స్త్రీలు కూడా సమానంగా రక్తదాన ఉద్యమంలో పాల్గొనటానికి అవకాశం ఉన్నట్లు ప్రపంచంలోని అనేక దేశాలు రుజువు చేస్తున్నాయి.కావలసిందల్లా రక్తదానంపై ప్రజల్లో అవగాహన కలగడంతో పాటు, ఆహారం తీసుకునే విషయంలో కూడా స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమే అనే భావన సమాజంలో ఏర్పడాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం కొంతవరకూ సానుకూల మార్పులు వచ్చాయి. ఇది గ్రామీణ ప్రాంతాలలోని సమాజాలకు కూడా విస్తరించినట్లు అయితే ఫలితాలు మరింత ఆశాజనకంగా ఉంటాయి. ఆరోగ్యవంతులైన వ్యక్తులు ప్రతి మూడు నెలలకొకసారి రక్తదానం నిరభ్యంతరంగా చేయవచ్చు. స్త్రీలు కనీసం సంవత్సరానికి ఒకసారైనా రక్తదానం చేయడానికి ముందుకు వస్తే మరో ప్రాణాన్ని బతికించిన వారవుతారు.

పుట్టిన శిశువు నుండి చనిపోయే వరకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి

మెదక్, జూన్ 13:(నేటినిజం ప్రతినిధి):గర్భస్థ శిశువు నుండి చనిపోయే వరకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని , వాటిని సద్వినియోగం చేసుకుంటూ చదువుతో పాటు, ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక సాయి బాలాజీ గార్డెన్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణా మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రామాన్ని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. అంతకుముందు అతిథులను బతుకమ్మ, బోనాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించగా, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీ మెదక్ నియోజక వర్గ ప్రగతి నివేదిక చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు గుక్కెడు మంచినీళ్ల కోసం మహిళలు బిందెలు పట్టుకొని కిలో మీటర్ల దూరం వెళ్లేవారని, కానీ నేడు ఇంటింటికీ కుళాయి నీలందిస్తూ మహిళల ఆత్మ గౌరవాన్ని ముఖ్యమంత్రి నిలబెట్టారన్నారు. ఒంటరి మహిళా, వితంతువులు, బీడీకార్మికులకు ఆసరా పింఛన్లు అందిస్తుండడంతో పాటు భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్నిఅందించుటకు బుధవారం నుండి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ లు అందించనున్నామని అన్నారు. అదేవిధంగా బాలింతలు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పాలు, గ్రుడ్లు,బాలామృతం అందిస్తున్నామని, ప్రభుత్వాసుపత్రులలో కాన్పులు చేసుకున్న వారికి నగదుతో పాటు కేసీఆర్ కిట్ అందిస్తున్నామని అన్నారు.గురుకుల పాఠశాలల ద్వారా అందిస్తున్న విద్యతో బాలికలు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని అన్నారు. పేదింటి ఆడపిల్లకు మేనమామలా పెళ్ళికి 1,00,116 ఇస్తూ సామాజిక భద్రత కల్పిస్తుండడం ద్వారా బాల్య వివాహాలు నివారించ గలిగామన్నారు. పోలిసు శాఖలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని , మహిళల పేర రెండు పడకల ఇల్లు, ఇళ్ల పట్టాలు అందిస్తుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలను టీచర్లుగా గుర్తిస్తూ గౌరవ వేతనం పెంచిందని , అంగన్వాడీ హెల్పర్లకు కూడా రెమ్యునరేషన్ పెంచిందని అన్నారు. క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్న పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ, ఆశ వర్కర్ల పట్ల ముఖ్యమంత్రికి సానుభూతి ఉన్నదని, తప్పక వారికీ న్యాయం చేస్తారన్నారు. ఆడపిల్లకు రక్షణ కవచంగా షీ టీమ్స్ ఏర్పాటు చేశారని, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించుటకు వి-హబ్ ఏర్పాటు చేశారన్నారు. గతంలో కంటే ఇప్పుడు స్వయం సహాయ మహిళా సంఘాలకు 5 రేట్లు అధికంగా బ్యాంకు లింక్ రుణాలు అందిస్తూ వారు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఊతం ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అనే అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో మహిళలు కూడా చురుకుగా పాల్గొని బతుకమ్మ, బోనాలు, రోడ్డుపై వంటా వార్పు ద్వారా తమ నిరసన వ్యక్తం చేస్తూ, ధర్నాలతో పాలొన్నారని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ సంసారం సాఫీగా నడవాలంటే భార్య,భర్తలు బండికి రెండు చక్రాల లాంటివారని, ఇరువురు పరస్పర సహకారంతో పయనించాలని అన్నారు. అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడూతూ సమాజంలో మహిళలకు ప్రభుత్వం విస్తృత అవకాశాలు కల్పించడం ద్వారా జిల్లాలో మహిళా ప్రజా ప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో ఉన్నారని అన్నారు. మహిళలలో వృత్తి నైపుణ్యతను పెంచి ఆర్థికంగా బలోపేతం కావడానికి సెర్ప్, తదితర శాఖల ద్వారా పలు కార్యక్రమాలు అమలుచేస్తున్నామన్నారు. అట్టి పథకాలను సద్వినియోగం చేసుకుంటూ తోటి వారిని కూడా ప్రోత్సహించి వారి ఎదుగుదలకు సహకరించాలని సూచించారు మహిళలు దృఢ మనస్తత్వం కలవారని, ఆలోచన శక్తి అమోఘమని, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ధైర్యంతో ముందుకుసాగితే అన్నింటా విజయాలు సాధిస్తారని అన్నారు అంతకుముందు లంబాడాలతో ఎమ్మెల్యే చిందులు వేశారు. విద్యార్థినులు చక్కటి సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.వివిధ శాఖలలో ఉత్తమ మహిళా ఉద్యోగులను జ్ఞాపిక ప్రశంసా పత్రంతో అతిథులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషద్ వైస్ చైర్ పర్సన్ లావణ్యా రెడ్డి, ఎంపీపీ యమున జమునా రెడ్డి, మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, డీఎస్ డీఓ విజయలక్ష్మి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిర, మత్స్య శాఖ ఎడి రజిని, డిసిఓ కరుణ, అదనపు పిడి భీమయ్య, మైనారిటీ అధికారి జెంలా నాయక్, బి.సి. అభివృద్ధి అధికారి శంకర్, రామాయమపేట మునిసిపల్ కమిషనర్ ఉమాదేవి, మహిళా కౌన్సిలర్లు, కౌన్సిలర్లు, సి.డి.పి .ఓ.లు, సూపర్ వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రీమియం బ్రూ పబ్ రెడ్ రైనోకు విశేష స్పందన

హైదరాబాద్, 13 జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); రెడ్ రైనో క్రాఫ్ట్ బ్రూవరీ ఉ ఇన్‌స్పైర్డ్ కిచెన్ మొదటి వార్షికోత్సవ వేడుకల సందర్భంగా రెడ్ రైనో మైక్రోబ్రూవరీ మరియు వారి అవార్డు గెలుచుకున్న క్రాఫ్ట్ బీర్‌లను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్ రైనో వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ పల్లంరెడ్డి మాట్లాడుతూ.. ''హైదరాబాద్ నగరంలో ఏడాది క్రితం ప్రారంభించిన ఏకైక ప్రీమియం బ్రూ పబ్ రెడ్ రైనోకు విశేష స్పందన లభిస్తోంది. ఈ వారం మా మొదటి-వార్షికోత్సవ వేడుకలో మా మైక్రోబ్రూవరీ మరియు అవార్డు గెలుచుకున్న క్రాఫ్ట్ బీర్‌లను ప్రారంభించేందుకు మేము చాలా సంతోషిస్తున్నామని చెప్పారు.. రెడ్ రైనో అనేది 6+ సంవత్సరాల కాలిఫోర్నియా ఆధారిత 'క్రాఫ్ట్ బ్రూవరీ మరియు ఇన్‌స్పైర్డ్ కిచెన్', ఇది బెంగుళూరులోని అగ్ర బ్రూవరీలలో ఒకటిగా మా అనుభవాన్ని తీసుకువస్తుంది.

మాస్టర్ బ్రూవర్ మిస్టర్ డాన్ సటర్త్‌వైట్ మరియు సెలెబ్ చెఫ్ సబ్యసాచి గొరై (@sabygorai) నేతృత్వంలోని మా ప్రతిభావంతులైన టీమ్‌ల ద్వారా హైదరాబాద్‌లో క్రాఫ్ట్ బీర్‌ల జ్ఞానాన్ని పెంపొందించడానికి మేము ఈ అవకాశం ద్వారా ప్రేరణ పొందామన్నారు.

గ్యాస్ట్రోనామికల్ అనుభవాలు, పరిశీలనాత్మక కాక్‌టెయిల్‌లు మరియు లెజెండరీ బ్రూలతో జ్ఞాపకాలను రూపొందించే నమ్మకమైన పోషకుల వంశంతో ప్రారంభమైనప్పటి నుండి బ్రూపబ్ బెంగళూరులో అత్యంత ఆరాధించే బ్రూపబ్ అనే ప్రత్యేకతను పొందింది.

బహిరంగ ప్రదేశాలు, మోటైన ఇంటీరియర్‌లు మరియు సౌందర్య వాతావరణంతో, బెంగళూరులోని పార్టీ ప్రజల్లో రెడ్ రైనో వేదికగా ప్రాధాన్యత ఉంది. ప్రముఖ చెఫ్‌లు, అవార్డు-విజేత మిక్సాలజిస్ట్‌లు మరియు ప్రసిద్ధ బ్రూమాస్టర్‌ల బృందం నేతృత్వంలో, రెడ్ రైనో అనుభవపూర్వకమైన చక్కటి భోజనాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు.

వారి బ్రూమాస్టర్ డాన్ సాటర్త్‌వైట్ నేతృత్వంలో, రెడ్ రైనో యొక్క క్రాఫ్ట్ బీర్లు బెంగుళూరు డేజ్, బ్లాక్ పెర్ల్ మరియు సోల్ సర్ఫర్ వంటి పురాణ బ్రూలతో ప్రయోగాల పరంగా ఆవిష్కరణలకు మార్గదర్శకత్వం వహించాయి మరియు గాజు పైకప్పును విచ్ఛిన్నం చేశాయి. పాత వంటకాల నుండి కుటుంబ రహస్య కలయికల వరకు, సెలబ్రిటీ చెఫ్ సాబీని కలిగి ఉన్న వారి పాక బృందం, ప్రతి వంటకాలకు పూర్తి చేయడానికి నిశ్చయంగా మరియు స్థిరంగా మూలం చేయబడిన పదార్థాలతో వంటలను తయారు చేస్తుంది.

తెలంగాణను తెచ్చుకుందే తెలంగాణ వాళ్ళు పరిపాలించుకోవడానికి

షర్మిల వచ్చి తెలంగాణకి నాయకత్వం వహిస్తామంటే అంటే ఊరుకుంటామా?

-తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్

హైదరాబాద్ జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ లో చేరిక వార్తల పై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. షర్మిల ఏపీ కి చెందిన వ్యక్తి అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ను తెచ్చుకుందే తెలంగాణ వాళ్ళు పరిపాలించుకోవడానికి అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాంటిది.. షర్మిల వచ్చి తెలంగాణ కి నాయకత్వం వహిస్తామంటే అంటే ఊరుకుంటామా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.తాను జీవించి ఉన్నన్ని రోజులు వేరే రాష్ట్రం వాళ్ళు వచ్చి తెలంగాణ కి నాయకత్వం వహించరు అని రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. షర్మిల తెలంగాణ కి నాయకత్వం వహిస్తాను అంటే అది తెలంగాణ అస్తిత్వాన్ని కించపరచడమే అన్నారు.అదే సమయంలో షర్మిల ఏపీ కాంగ్రెస్ కి పని చేస్తే తప్పకుండా స్వాగతిస్తాను అని రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. షర్మిల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అయితే సహచర పీసీసీ చీఫ్ గా తాను ఆమె ని కలుస్తానని కీలక వ్యాఖ్యలు చేశారు.షర్మిల తెలంగాణ లో క్రియాశీలక పాత్ర పోషించడానికి తాను వ్యతిరేకమని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. పొరుగు రాష్ట్రాల వాళ్ళు తెలంగాణ లో పెత్తనం చేస్తామంటే సహించేది లేదని కుండబద్దలు కొట్టారు.కాగా కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను ఇటీవల వైఎస్ షర్మిల కలిసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో తన పార్టీని వైఎస్ షర్మిల విలీనం చేస్తారని ప్రచారం సాగింది. ఈ విషయం లో డీకే శివకుమార్ మధ్యవర్తిత్వం కోసమే షర్మిల ఆయనను కలిశారని వార్తలు వచ్చాయి.ఈ నేపథ్యం లోనే రేవంత్ రెడ్డి షర్మిల పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మరోవైపు తమ పార్టీని ఏ పార్టీ లో విలీనం చేయబోనని షర్మిల సైతం తెగేసి చెప్పారు. రేవంత్ పైన షర్మిల గతం లో సోనియా గాంధీ తో లింకు పెట్టి ఘాటు విమర్శలు చేశారు.

ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకొని.. వ్యక్తి ఆత్మహత్య

హైదరాబాద్, జూన్ 13:ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు. కాగా ఈ ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని కుందన్ పల్లిలో చోటు చేసుకుంది. నర్సింహ తండ్రి యాదయ్య వయస్సు 38 సంవత్సరాలు.. ఉరి వేసుకుని చనిపోయాడు.ఈ మేరకు స్థానికులు పోలీసులకి సమాచారం తెలియజేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు. కాగా అతడు ఉరి వేసుకుని చనిపోవడానికి కారణాలు ఆర్థిక ఇబ్బందులేనని ప్రాథమిక విచారణలో తెలిసినట్లు పోలీసులు తెలిపారు.

జూపార్కులో మూడు పిల్లలకు జన్మనిచ్చిన వైట్ టైగర్ రక్ష

భిలాయ్ జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఛత్తీస్‌గఢ్‌లోని భిలాయ్ పట్టణంలోగల మైత్రిబాగ్ జూపార్కులో తెల్లపులి రక్ష మూడు పిల్లలకు జన్మిని చ్చింది. నెలన్నర క్రితం జన్మించిన ఈ మూడు పులి పిల్లలకు సంబంధించిన తొలి వీడియోను జూపార్కు అధికారులు తాజాగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మైత్రిబాగ్ జూ ఇన్‌చార్జి ఎన్‌కే జైన్ మీడియాతో మాట్లాడారు. 'ఈ మూడు పులి పిల్లలు నెలన్నర క్రితం జన్మించాయి. 1997లో నందన్‌కానన్ జూపార్కు నుంచి తీసుకొచ్చిన ఆడపులి రక్ష, మగపులి సుల్తాన్ ఈ మూడు పులి పిల్లలకు జన్మనిచ్చాయి. గతంలో కూడా ఈ రెండు పులుల జంట చాలా పిల్లలను కన్నది. వాట న్నీ 12 పులి పిల్లలను దేశవ్యాప్తంగా ఉన్న వివిధ జూపార్కులకు తరలించాం' అని జైన్ చెప్పారు.గత ఏడాది నవంబర్‌లో కూడా తమ జూలో జన్మించిన రెండు నెలల వయస్సున్న 'సింగమ్' అనే పులిపిల్లను జూ ఎన్‌క్లోజర్‌లో వదిలిపెట్టామని జైన్ వెల్లడించారు. సింగమ్ గత ఏడాది సెప్టెంబర్ 5న జన్మించిందని చెప్పారు. రోమా అనే ఆడపులి, సుల్తాన్ అనే మగపులి సింగమ్‌కు జన్మనిచ్చాయని తెలిపారు. కొవిడ్ మహమ్మారి కారణంగా గతంలో రెండేళ్లపాటు పులుల మధ్య బ్రీడింగ్ నిలిపేశామని, ఆ తర్వాత నుంచి మళ్లీ బ్రీడింగ్ మొదలుపెట్టామని పేర్కొన్నారు.

రాజకీయ నాయకుడిలా వ్యవహరిస్తున్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్

-టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్ జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఓఆర్ఆర్ లీజుకు సంబంధించిన వ్యవహారంలో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ పంపిన లీగల్ నోటీసుకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమాధానం ఇచ్చారు. ఓఆర్ఆర్ లీజుకు సంబంధించి ఐఏఎస్ అధికారి మే 25న ఇచ్చిన లీగల్ నోటీసులను వెనక్కి తీసుకోవాలన్నారు. అరవింద్ కుమార్ పంపిన లీగల్ నోటీసు ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని వ్యాఖ్యలు చేశారు. అధికార పార్టీ అక్రమాలపై ప్రశ్నిస్తున్న ందుకు తనను అణిచివేయాలనే ఈ నోటీసు పంపారన్నారు. లీగల్ నోటీసులో పేర్కొన్న ఆరోపణలన్నీ బూటకమని మండిపడ్డారు. ఓఆర్ఆర్ టెండర్ వ్యవహారంలో రాజకీయ నాయకుడిలా అరవింద్ వ్యవహరి స్తున్నారన్నారు. అడిగిన సమాచారం ఇవ్వకుండా రాజకీయ నాయకుడిలా ఎదురు దాడి చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అధిక ఆదాయం వచ్చే ఆస్కారం ఉన్నా ఆ దిశగా ఆలోచన చేయడంలేదన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి కేవలం రూ.7380 కోట్లకే ఐఆర్బీ సంస్థకు 30 ఏళ్లకు ఓఆర్ఆర్ టోల్ వసూలు టెండర్ ఇచ్చారన్నారు. ఐఆర్బీ సంస్థకు టెండర్ కట్టబెట్టే క్రమంలో యదేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన జరిగిందని ఆరోపించారు. ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా బేన్‌ప్రైస్‌పై అరవింద్ కుమార్ నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. ఓఆర్ఆర్‌పై ట్రాఫిక్, టెండర్ విలువను మదింపు చేసిన మజర్స్ నివేదికను కూడా పబ్లిక్ డొమైన్లో పెట్టడం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఐఏఎస్ అధికారి స్థానంలో ఒక రిటైర్డ్ ఆఫీసరును నియమించి ఓఆర్ఆర్ టెండర్ టెండర్ ప్రక్రియను పూర్తి చేశారని తెలిపారు. ఎన్ని నోటీసులిచ్చినా ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

ఆదిలాబాద్, జూన్ 13: నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని స్థానిక ఎన్.ఆర్ గార్డెన్ లో బైంసా డివిజన్ వ్యాప్తంగా ఉన్నా అంగన్వాడి సంబంధిత అధికారులు, కేంద్రల సిబ్బంది, మహిళలు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్త్రీ,శిశుసంక్షేమ శాఖ అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాకి 130 అంగన్వాడి కేంద్రాలు మంజూరయ్యాయని, దాంట్లో 50 పైగా తాలూకాకి రానున్నయని తెలిపారు. పక్క రాష్ట్రాలు సైతం మన పథకాలు చూసి ఆశ్చర్యపోతున్నాయంటూ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుధీర్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సాగర రాజన్న ,ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, కుబీర్ జెడ్పిటిసి అల్కత్తాయి, భైంసా ఎంపిటిసి రజాక్, ముధోల్ సిడిపిఓ శ్రీమతి, భైంసా ఇన్చార్జి సిడిపిఓ నాగలక్ష్మి బి.ఆర్.ఎస్ నాయకులు, ప్రజాపతినిధులు, అంగన్వాడి,ఐ.కె.పి సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం
డా. వి.వింధ్యవాసినీ దేవి సిద్ధాంత వ్యాస గ్రంథం
ఉద్యమ ప్రతాపం
కందిమళ్ళ ప్రతాపరెడ్డి జీవితం-సాహిత్యం
ఆవిష్కరణ సభ
సభాధ్యక్షులు: డా.రాపోలు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ అరసం
ముఖ్య అతిథి & ఆవిష్కర్త: డా.అయాచితం శ్రీధర్, అధ్యక్షులు, తెలంగాణ రాష్

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ తాగునీరు అందించినట్లు గనత కెసిఆర్ ది

– రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : తొమ్మిదేండ్ల కిందటి తెలంగాణకు ఇవాళ్టి తెలంగాణకు గుణాత్మకమైన మార్పు ఉన్నదని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు.

గత ప్రభుత్వాల హయాంలో ఎంతో మంది సీఎంలు వచ్చినా తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల మంచినీటి గోస తీర్చలేదని, కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చి సీఎం కేసీఆర్ వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ తాగునీరు అందించినట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సిద్ధిపేట జిల్లా నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాక రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, దుబ్బాక నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీశ్ రావు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి తొమ్మిదేండ్లు పూర్తయి పదో సంవత్సరంలో అడుగు పెట్టిన వేళ.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరిపితే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు జీర్ణం అయితలేదని, ఫెయిల్యూర్ అంటూ నోటికొచ్చినట్లుగా పిచ్చిగా మాట్లాడుతున్నారని ప్రతిపక్ష పార్టీలపై మంత్రి హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. ఇప్పటి దాకా రూ. 6 వేల కోట్లు వరి ధాన్యం డబ్బులు రైతులకు అందించాం అని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం. రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదు. ప్రతి పక్షాలు చెప్పే మాటలు నమ్మొద్దు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు లేవని రాష్ట్ర మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. దేశంలోని 13 రాష్ట్రాలలో మహిళా బీడీ కార్మికులు ఉన్నారని, కానీ వారికి ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క రూపాయి ఇవ్వట్లేదని, కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో బీడీలు చేసే మహిళా కార్మికులకు రూ. 2 వేల చొప్పున పెన్షన్ ఇస్తున్నారని చెప్పారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిద్ధిపేట జిల్లాలో 1.18 లక్షల మందికి పింఛన్లు ఉంటే, ఇవాళ 2 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. డబుల్ ఇంజన్ సర్కారు బీజేపీ పాలిత రాష్ట్రాలలో పెన్షన్ రూ. 600 ఇస్తే, తెలంగాణ రాష్ట్రంలో రూ. 2 వేలు ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణ వచ్చాక ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చేసుకున్నాం అని మంత్రి తెలిపారు. 70 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగితే 30 శాతం ప్రయివేటులో జరుగుతున్నాయని పేర్కొన్నారు. రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్స్ ప్రారంభిస్తామన్నారు. గర్భిణీలకు 4వ, 7వ నెలలో ఈ న్యూట్రిషన్ కిట్లు అందిస్తాం అని చెప్పారు. గర్భిణీకి రక్త హీనత తగ్గించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

నితీష్‌కు షాక్.. మంత్రి పదవికి సంతోష్ కుమార్ సుమన్ రాజీనామా..

పాట్నా జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కు ఆయన మంత్రివర్గ సహచరుడు, జితిన్ రామ్ మాంఝీ తనయుడు సంతోష్ కుమార్ సుమన్ షాక్ ఇచ్చారు. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సంతోష్ కుమార్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. తన తండ్రి ఏర్పాటు చేసిన హిందుస్థానీ అవామ్ మోర్చా ను జేడీయూలో విలీనం చేయాలంటూ ఆయనపై ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఒత్తిడి తెస్తున్నారంటూ ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో సంతోష్ కుమార్ ఆరోపించారు. పాట్నాలో ఈనెల 23న జరుగనున్న విపక్ష పార్టీల సమావేశానికి హెచ్ఏఎం పార్టీ వెళ్తోందా అని సంతోష్ కుమార్‌ను అడిగినప్పుడు, తమను ఆహ్వానించనప్పుడు, తమ పార్టీని ఒక పార్టీగా గుర్తించనప్పుడు ఎలా తమను ఆహ్వానిస్తారని ఆయన ఎదురు ప్రశ్నించారు. తమ పార్టీ ఉనికికే ముప్పు ఉన్నందున దానిని రక్షించుకునేందుకే తాను మంత్రి పదవికి రాజీనామా చేసినట్టు తెలిపారు.

ఎన్డీయేలో చేరే ఆలోచనపై..

ఎన్డీయేలో చేరే ఆలోచనపై సంతోష్ కుమార్ సుమన్‌ను ప్రశ్నించినప్పుడు, ఆ విషయమై ఇంతవరకూ ఎవరూ తమను సంప్రదించలేదని చెప్పారు. తమది స్వతంత్ర పార్టీ అని, పార్టీ ఉనికిని తాము కాపాడుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఎన్డీయేలో చేరే ఆలోచన ప్రస్తుతానికి లేదని, ఇప్పటికీ తాము మహాఘట్‌బంధన్‌లోనే ఉన్నామని చెప్పారు.

ఐదు సీట్లు కోరుతున్న హెచ్ఏఎం

బీహార్‌లోని అధికార మహాకూటమి రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో హెచ్ఏఎంకు 5 సీట్లు ఇవ్వాలని బీహార్ మాజీ సీఎం జితిన్ రాం మాంఝీ గత శుక్రవారంనాడు డిమాండ్ చేశారు. హెచ్ఏఎం జాతీయ అధ్యక్షుడుగా సంతోష్ కుమార్ ఉన్నారు. బీహార్‌లోని 40 లోక్‌సభ స్థానాల్లో తమకు 5 సీట్ల కంటే తక్కువ ఇస్తే ఆమోదయోగ్యం కాదని ఆయన సైతం గత వారంలో ప్రకటించారు. బీహార్‌లో గుర్తింపు పొందిన హెచ్ఏఎంను జితిన్ రామ్ మాంఝీ 2015లో స్థాపించారు. బీహార్ అసెంబ్లీలో ఆ పార్టీకి 4 సీట్లు ఉన్నాయి. దళిత నేత అయిన జితిన్ రామ్‌కు మాంఝీ కమ్యూనిటీలో మంచి పేరు ఉంది.

రాష్ట్ర అభివృద్ధి కంటే నేతల కొనుగోలుపైనే బిజెపి దృష్టి..

హైదరాబాద్, జూన్ 13: బిజెపి నేతలు తలకిందులుగా తపస్సు చేసినా ఆ పార్టీ ఖమ్మంలోనే కాదు తెలంగాణలో ఎక్కడా గెలవలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు భవిష్యవాణి వినిపించా రు.. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తొమ్మిదేళ్ల నరేంద్రమోడీ పాలనలో ఏ వర్గానికి ప్రయోజనం కలిగింది అంటూ ప్రశ్నించారు.. అభివృద్ధి కంటే నేతలను కొనుగోలు చేయడమే బిజెపి పనిగా పెట్టుకుందని ఆరోపించారు.. ''ఖమ్మంపై అన్ని పార్టీలు ఫోకస్ పెడుతున్నాయి. ఖమ్మం, నల్గొండ జిల్లాలు కమ్యూనిస్టులకు బలం. కొంతమంది ఏ పార్టీలోకి వెళ్లాలి? ఏం చేయాలి అనే ధోరణితో ఖమ్మం క్రాస్ రోడ్డులో నిలబడ్డారు. అలాంటి వారిని చేర్చుకునేందుకు కొన్ని పార్టీలు పోటీ పడుతున్నాయి. కేంద్రహోం మంత్రి అమిత్ షా ఖమ్మంకు పెద్ద పెద్ద వలలు వేసుకుని వస్తున్నారు. తొమ్మిదేళ్లలో తెలంగాణకు ఏం చేశారో ఆయన చెప్పాలి. విభజన హామీల ఊసే అమిత్‌షా ఎత్తడం లేదు. ఖమ్మంకు వచ్చే నైతిక హక్కు ఆయనకు లేదు. ఆయన పర్యటనను మేం వ్యతిరేకిస్తున్నాం అంటూ పేర్కొన్నారు..

కులం, మతం పేరుతో రాజకీయాలు చేసి అధికారంలోకి రావాల్సిన అవసరం తమకు లేదన్నారు. సింగరేణిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు? పోడు భూముల సమస్యలను పరిష్కరించాలంటూ . కౌలు రైతులకు కూడా రైతు బంధు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు? రైతుల రుణమాఫీని పూర్తి చేయాలన్నారు. ధరణిలో తలెత్తుతున్న సమస్యలపై ఎందుకు అఖిల పక్షం నిర్వహించడం లేదు అంటూ ధరణి వల్ల లాభనష్టాలు ఉన్నాయి. ప్రభుత్వం భేషజాలకు పోకుండా సమస్యలను పరిష్కరించాలి. లోపాలను సరిదిద్దితే ప్రజలకు మరింత మంచి జరుగుతుంది" అని కూనంనేని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా డీకే శివకుమార్!

బెంగళూరు జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్; దేశవ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులు నెలకొన్నా తన వ్యూహరచనతో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చడంలో కీలకంగా వ్యవహరించిన ట్రబుల్ షూటర్, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్‌పై అధిష్టానం పెద్దలు మరో భారం పెట్టనున్నట్లు తెలిసింది. త్వరలోనే శాసనసభ ఎన్నికలు జరిగే తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా బాధ్యతలను అప్పగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. దక్షిణాదిలో పూర్తిగా ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో విజయంతో కొత్త శక్తి వచ్చింది. తెలంగాణలో టీఆర్ఎస్ వరుసగా రెండుసార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తాజాగా బీఆర్ఎస్ పేరిట అటు జాతీయ రాజకీయాలవైపు దృష్టి సారించిన తెలంగాణ సీఎం కేసీఆర్ మరోసారి అధికారంలోకి రావడానికి అన్ని రకాల ప్రయత్నాలు సాగిస్తున్నారు. కర్ణాటక ఎన్నికల ప్రచారం ముగించి హైదరాబాద్ వెళ్లిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ బహిరంగసభ విజయవంతం కావడంతో పార్టీకి మరింత ఊపు వచ్చింది. ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలనే విషయంలో నిష్ణాతుడిగా పేరుగాంచిన డీకే శివకుమార్‌అటు పార్టీ అధిష్టానానికి కూడా అత్యంత విధేయుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్‌కు తెలంగాణ బాధ్యతలు అప్పగించడం ద్వారా అక్కడ పార్టీకి మరింత బలం చేకూరుతుందని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డివ్యతిరేకులను మళ్లీ పార్టీలోకి రప్పించే యత్నాలు బెంగళూరు కేంద్రంగా సాగుతున్నట్టు తెలుస్తోంది. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, దావోదర్‌రెడ్డి తదితరులను తిరిగి కాంగ్రెస్ లోకి చేర్చుకునే ప్రయత్నాలు జరిగినట్టు తెలుస్తోంది. వీరంతా ఇటీవల బెంగళూరులో డీకే శివకుమార్‌ను కలసినట్టు సమాచారం. డీకే రంగంలోకి దిగితే అసమ్మతిని నియంత్రిస్తారనే పార్టీ పెద్దలు భావిస్తున్నారు. మరోవైపు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకురాలు వైఎస్ షర్మిల సైతం తరచూ డీకే శివకుమార్‌ను భేటీ కావడం వెనుక రాజకీయ కోణాలు వినిపిస్తున్నాయి. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ తో డీకే శివకుమార్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. సీఎం సిద్ధరామయ్యతో కొన్ని అభిప్రాయభేదాలు ఉన్నా ఎన్నికలకు ముందు ప్రచారం, అభ్యర్థుల ఎంపిక, భారీ బహిరంగసభలు, గెలుపొందాక ముఖ్యమంత్రి పదవి కోసం పట్టు, ఆపై మంత్రుల ఎంపిక, శాఖల కేటాయింపు వంటి అన్నింటా డీకే శివకుమార్ ఓ అడుగు వెనకేసి పార్టీ కోసమే ముందుకెళ్లారు. వీటన్నింటికీ ప్రధాన కారణం దక్షిణాదిన మనుగడలేని కాంగ్రెస్ పార్టీకి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ద్వారా ఎక్కువ ఎంపీ స్థానాలు గెలుపొందాలనేదే అధిష్టానం వ్యూహంగా ఉంది. డీకే రంగంలోకి దిగితే రాజకీయం, ఆర్థికం, అంశాల్లోనూ తిరుగులేకుండా ముందుకెళ్తారు. కర్ణాటకలో ప్రకటించిన గ్యారెంటీల వంటి పథకాలు తెలంగాణలోనూ అమలు చేస్తామని ప్రజలకు భరోసా ఇవ్వదలిచినట్టు తెలుస్తోంది.

స్వరాష్ట్రంలో మహిళా సంక్షేమానికి స్వర్ణయుగం : మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి, జూన్ 13: : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జనగామ జిల్లా తొర్రూరు, పాలకుర్తిలో నిర్వహించిన మహిళ సంక్షేమ దినోత్సవంలో మంత్రి మాట్లాడారు. స్వరాష్ట్రంలో మహిళా సంక్షేమానికి స్వర్ణయుగం వచ్చిందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మహిళల పక్షపాతి అని పేర్కొన్నారు.

మహిళ సంక్షేమంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని ప్రశంసించారు.

తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర ప్రగతికి గుర్తులని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వెల్లడించారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని వివరించారు

. మహిళలకు స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్లు అమలు చారిత్రాత్మకమని పేర్కొన్నారు.

ఆడపిల్ల పెండ్లి కోసం ఆర్థిక భారంతో కుంగిపోయే నిరుపేద కుటుంబాలను కల్యాణలక్ష్మి పథకాన్ని, మైనారిటీలకు షాదీముబారక్ ద్వారా ఆదుకుంటున్నారని తెలిపారు.

2014 నుంచి 2023 మే వరకు 12,71,839 నిరుపేద కుటుంబాలకు ఈ పథకాల కింద్ర రూ.11,130 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు.

మహిళలు, తల్లీ బిడ్డల సంక్షేమమే సమాజ ప్రగతికి తొలి మెట్టని పేర్కొన్నారు. బ్యాంక్ లింకేజ్ రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారు. లైంగిక వేదింపులు, వర కట్న బాధిత మహిళలకు సహాయ సేవలను గాను సఖి కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు.

'బిపర్ జాయ్' చక్రవాతం నేపథ్యంలో సన్నద్ధతను సమీక్షించడం కోసం జరిగిన ఉన్నత స్థాయిసమావేశం

న్యూఢిల్లీ, జూన్ 13:'బిపర్ జాయ్' చక్రవాతాన్ని దృష్టి లో పెట్టుకొని తల ఎత్తగల స్థితి ని ఎదుర్కోవడాని కి కేంద్రం తో పాటు గుజరాత్ లో మంత్రిత్వ శాఖలు / ఏజెన్సీల సన్నాహాల ను సమీక్షించడం కోసం ఈ రోజు న జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు.

అపాయం బారిన పడే ప్రమాదం పొంచి ఉన్న స్థానాల లో కాపురం ఉంటున్న వారి ని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సురక్షిత ప్రదేశాల కు చేర్చడం జరగాలని, అలాగే విద్యుత్తు, టెలి కమ్యూనికేశన్స్, ఆరోగ్యం, త్రాగునీరు మొదలైన అవసరమైన అన్ని సేవల ను తగిన జాగ్రతల తో సంబాళించడానికి పూచీ పడాలని సీనియర్ అధికారుల ను ప్రధాన మంత్రి ఆదేశాలు ఇచ్చారు. వాటికి ఏవైనా నష్టాలు వాటిల్లినట్లయితే గనక ఆయా సేవల ను తక్షణం పునరుద్ధరించాలి అని ఆయన పేర్కొన్నారు. పశువుల సురక్షత విషయం లో కూడాను పూచీ పడవలసింది గా ప్రధాన మంత్రి ఆదేశాల ను ఇచ్చారు. కంట్రోల్ రూములను 24 గంటలు క్రియాత్మకం గా ఉండాలి అని ఆయన ఆదేశించారు.

సమావేశం సాగిన క్రమం లో, భారతదేశం వాతావరణ అధ్యయన విభాగం (ఐఎమ్ డి) 'బిపర్ జాయ్' చక్రవాతం జూన్ 15 వ తేదీ నాడు మధ్యాహ్నాని కల్లా గుజరాత్ లోని జఖామూ నౌకాశ్రయం సమీపం లో మాండవి మరియు పాకిస్తాన్ లోని కరాచీ ల మధ్య సౌరాష్ట్ర, ఇంకా కచ్ ల ను దాటేందుకు అవకాశం ఉంది అని వెల్లడించింది. ఇది మహాచక్రవాతం గా మార్పు చెందిందా అంటే గంట కు 125 కి.మీ. నుండి 135 కి.మీ. వేగం మొదలుకొని గంట కు 145 కి.మీ. వేగం కలిగివుండే ఈదురు గాలుల తో కూడి గుజరాత్ లోని కోస్తా తీర ప్రాంత జిల్లాల లో భారీ వర్షం కురియవచ్చని భావిస్తున్నారు. తత్ప్రభావం తో కచ్, దేవభూమి ద్వారక మరియు జామ్ నగర్ లలో అత్యధిక వర్షాలు కురుస్తాయని, గుజరాత్ లోని పోర్ బందర్, రాజ్ కోట్, మోర్ బీ, జూనాగఢ్ జిల్లాల లో కొన్ని చోట్ల లో జూన్ 14 వ, 15 వ తేదీల లో భారీ నుండి అతి భారీ వర్షపాతం ఉండవచ్చని తెలియజేయడమైంది. జూన్ 6 వ తేదీ న గాలివాన తో తుపాను ఆరంభం అయిన తరువాత నుండి అన్ని రాష్ట్రాల కు మరియు సంబంధిత ఏజెన్సీల కు తాజా ముందస్తు సమాచారం సహా క్రమం తప్పక బులెటిన్ ల ను జారీ చేస్తూ వస్తున్నట్లు ఐఎమ్ డి పేర్కొన్నది.

గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎమ్ హెచ్ఎ) 24 గంటలూ స్థితి ఎలా ఉంటున్నదీ సమీక్షిస్తున్నదని, గుజరాత్ ప్రభుత్వం మరియు సంబంధి కేంద్రీయ ఏజెన్సీల తో సంప్రదింపులు జరుపుతోందని కూడా సమావేశం లో వెల్లడించడమైంది. ఎన్ డిఆర్ఎఫ్ 12 దళాల ను మొదట నుండే మోహరించింది; ఆ బృందాల కు పడవల ను, చెట్ల నరికివేత యంత్రాల ను, టెలికం ఉపకరణాల ను తదితర అవసర వస్తువుల ను సమకూర్చడం జరిగింది; దీనికి అదనం గా 15 జట్టుల ను కార్యరంగం లో దిగేందుకు తయారు గా ఉంచడమైంది. సహాయం, వెతకులాట మరియు రక్షణ కార్యాల కోసం ఓడల ను మరియు హెలికాప్టర్ లను భారతీయ కోస్తా రక్షక దళం మరియు నౌకాదళం మోహరించాయి. వీటికి తోడు పడవల తోను, కాపాడే సామగ్రి తోను కూడి ఉన్న వాయు సేన మరియు సైన్యాని కి చెందిన ఇంజినీర్ టాస్క్ ఫోర్స్ యూనిట్ లు అవసరం తలెత్తిన వెనువెంటనే కార్యరంగం లోకి దిగేందుకు సిద్ధం గా ఉన్నాయి. నిఘా విమానాలు మరియు హెలికాప్టర్ లు కోస్తా తీరం వెంబడి అదే పని గా పర్యవేక్షణ ను గిస్తున్నాయి. సైన్యం, నౌకాదళం, ఇంకా కోస్తా తీర ప్రాంత రక్షక దళాని కి చెందిన విపత్తు రక్షక జట్టు లు (డిఆర్ టి స్) మరియు వైద్య చికిత్స బృందాల (ఎమ్ టి స్) ను అప్రమత్తమై ఏ క్షణాన్నైనా విధులు నిర్వర్తించేటందుకు సన్నద్ధం చేయడమైంది. చక్రవాతం వేళ లో అన్ని చర్యల ను తీసుకోవడాని కి గుజరాత్ ప్రభుత్వం సిద్ధం గా ఉంది అనే విషయాన్ని సైతం ప్రధాన మంత్రి కి వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి జిల్లా పాలన యంత్రాంగం తో సమీక్ష సమావేశాల ను నిర్వహించారు. ఏ అత్యవసర స్థితి ని అయినా తట్టుకోవడానికని రాష్ట్రం లోని పాలన సంబంధి యంత్రాంగాన్ని అంతటిని సర్వసన్నద్ధం గా ఉంచడమైంది. దీనికి తోడు, కేబినెట్ సెక్రట్రి మరియు హోం సెక్రట్రి లు గుజరాత్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో మరియు సంబంధిత కేంద్రీయ మంత్రిత్వ శాఖల తో/ ఏజెన్సీల తో నిరంతరం సంప్రదింపులు సాగిస్తున్నారు.

అశ్రు నయనాల మధ్య దయాకర్ రెడ్డి అంత్యక్రియలు

–అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోసిన చంద్రబాబు నాయుడు

దేవరకద్ర జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);దేవరకద్ర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి అంత్యక్రియల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత నేత పార్థివ దేహం వద్ద పూల మాల ఉంచి నివాళులు అర్పించారు. దుంఖంలో ఉన్న దయాకర్ రెడ్డి భార్య సీతా దయాకర్ రెడ్డి , కుమారుడు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. శవ యాత్రలో పాల్గొన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దయాకర్ రెడ్డి పార్థివ శరీరాన్ని(పాడెను) మోశారు. అంత్యక్రియల కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్, టీటీడీపీ మీడియా కో ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డి పద్మావతి, కార్యనిర్వాహక కార్యదర్శిలు ప్రకాష్ ముదిరాజ్, రవీంద్రా చారి తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ ఎందుకివ్వలే..కాలువలు ఎందుకు తవ్వలే : కాంగ్రెస్ నాయకులకు మంత్రి కొప్పుల సూటి ప్రశ్న

జగిత్యాల,జూన్ 13: ఉమ్మడి రాష్ట్రంలో పరిపాలన కొనసాగించిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీస అవసరాలను పట్టించుకోలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రజలకు కరెంటు ఎందుకు ఇవ్వలేదని, కాలువలు ఎందుకు తవ్వి వదిలేశారని ప్రశ్నించారు.

మంగళవారం జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో రూ.136 కోట్లతో ఆధునీకరించిన రోళ్ల వాగు ప్రాజెక్ట్‌ను స్థానిక, శాసన సభ్యులు డాక్టర్‌సంజయ్ కుమార్, జడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్‌తో కలిసి సందర్శించారు.

మంత్రి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల జిల్లా రైతాంగానికి మేలును పూర్తి వివరాలు ఇవ్వడానికి సిద్ధమని ప్రకటించారు. ప్రతిపక్ష నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఒక్కో గ్రామంలో 40 వేల క్వింటాళ్ల వరకు ధాన్యం పండిందని అన్నారు. తెలంగాణలో వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని వెల్లడించారు.

గతంలో రోళ్ల వాగు ప్రాజెక్టును ఆరుసార్లు నింపితే నీరు అందేదని, నేడు ఒక్కసారి నింపడంతో పంట సాగుకు సరిపోతుందని పేర్కొన్నారు. ఎన్నిక సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టే విధంగా ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకుడు జీవన్ విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 40 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అధికారానికే పరిమితం అయిందని, ప్రజల రైతుల అవసరాలు తీర్చలేక పోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ ,డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ,ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేతనాల పెంపు

అంగన్‌వాడీ టీచర్ తెలంగాణకు ముందు రూ.4200 నెలకు ఉండగా ప్రస్తుతం రూ.13,850 , అంగన్‌వాడీ హెల్పర్‌కు రూ. 2,200 నుంచి ప్రస్తుతం రూ.7,800 నెలకు అందజేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్ర అభివృద్ధిని చూసి తట్టుకోలేకపోతున్నాయని విమర్శించారు.

పాలకుర్తిలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఒంటరి మహిళలకు, కిడ్నీ, బోధకాలు, ఎయిడ్స్ బాధితులకు కూడా పెన్షన్లు ఇస్తున్న మహానుభావుడు సీఎం కేసీఆర్ అని వివరించారు.

కార్యక్రమంలో ఎంపీ పసునూరి దయాకర్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి,మూడు జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు. మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా కుట్టుమిషన్లు, డ్వాక్రా సంఘాలకు రుణాలు అందజేశారు.

సాహితీ కిరణం
ఆహ్వానము
ప్రపంచరికార్డులు సాధించిన
శ్రీ త్యాగరాయ గానసభ
సాహితీ కిరణం 14వ వార్షికోత్సవ వేడుకలు
ముఖ్య అతిథి : డా॥ కె.వి.రమణ ఐ.ఎ.ఎస్ (ర)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు
సభాధ్యక్షులు : శ్రీ గుదిబండి వెంకటరెడ్డి
గౌరవ సంపాదకులు, సాహితీకిరణం
విశిష్ట అతిథి : శ్రీ కళా వి.ఎస్.జనార్దనమూర్తి
అధ్యక్షులు శ్రీ త్యాగరాయ గానసభ
గౌరవ అతిథి : శ్రీ భైస దేవదాసు
సంపాదకులు, వేటివిజం
సభాప్రారంభకులు : శ్రీ పొత్తూరి సుబ్బారావు
సంపాదకులు సాహితీకిరణం
కార్యక్రమ నిర్వహణ : శ్రీ పెద్దూరి వెంకటదాసు
సలహాదారులు సాహితీకిరణం
శ్రీమతి పింగళి కమలాదేవి నెలకొల్పిన
డా॥పింగళి జగన్నాథరావు స్మారక సాహిత్య పురస్కారం-2023
డా॥ పుతిరెడ్డి విజయలక్ష్మికి ప్రదానం
శ్రీ సిరిగాది శంకర్ నెలకొల్పిన
శ్రీ సిరిగాది నర్సయ్య స్మారక సాహిత్య పురస్కారం-2023
డా॥ వంశీ రామరాజుకి ప్రదానం
సిరిగాది బాలమ్మ స్మారక సాహిత్య పురస్కారం-2023
శ్రీ యం.బాలగంగాధరయ్యకి ప్రదానం
శ్రీ జన్నాభట్ల నరసింహప్రసాద్ నెలకొల్పిన
జన్నాభట్ల నరసింహశాస్త్రి స్మారక సాహిత్య పురస్కారం-2023
శ్రీ సిరిగాది శంకర్‌కి ప్రదానం
శ్రీ జన్నాభట్ల అనసూయమ్మ స్మారక సంగీత పురస్కారం-2023
శ్రీమతి పంకజ మల్లిక్‌కి ప్రదానం
సాహితీ కిరణం చతుర్థ-శవర్ష పురస్కారాల ప్రదానం
డా॥ యస్.మధుసూదన్ (సాహారంగం)
ఇప్పటి పోరుగంటి రామయ్య సిద్ధాంతి (సంగీతరంగం)
సాంస్కృతిక కార్యక్రమం
శ్రీ కడియాల ప్రభాకర రావుచే అన్నమాచార్య కీర్తనల గానం
శ్రీ యం.బాలగంగాధరయ్య నిర్వహించిన
బాలసాహిత్య స్మారక కథానంపుటాల పోటీ విజేతలు
యస్.ఆర్.స్వప్న-రాజమహేంద్రవరం
ఆర్.పి.కృష్ణవేణి రాజ-తిరుపతి
జి.కళాగోపాల్-నిజామాబాద్
డా॥యం.సుగుణారావు-విజయవాడ
నామని సుజనాదేవి-హన్మకొండ
శ్రీమతి మండపాక అరుణ కుమారి నిర్వహించిన
నేమాని సుబ్రహ్మణ్య శాస్త్రి స్మారక కవితల పోటీ విజేతలు
శింగరాజు శ్రీనివాసరావు-ఒంగోలు
కె.వి.లక్ష్మణ రావు-మానేపల్లి
రాకుమార-గోదావరిఖని
చలపాక ప్రకాష్-విజయవాడ
వి.యస్.వి.

ప్రభుత్వంలోని వేరు వేరు విభాగాలు మరియు సంస్థలలో క్రొత్తగా నియమించుకొన్న వ్యక్తులకు దాదాపుగా 70,000 నియామక లేఖల పంపిణీ

న్యూఢిల్లీ, జూన్ 13:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న జరిగిన జాతీయ రోజ్ గార్ మేళా ను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా ప్రసంగించారు. అంతేకాక ప్రభుత్వం లో వేరు వేరు విభాగాలు మరియు సంస్థల లో క్రొత్త గా ఉద్యోగం లో నియమించిన వ్యక్తుల కు ఇంచుమించు 70,000 నియామక లేఖల ను కూడా ఆయన పంపిణీ చేశారు. దేశవ్యాప్తం గా క్రొత్త గా ఉద్యోగాల లో నియమించినటువంటి వారు ప్రభుత్వం లో ఆర్థిక సేవల విభాగం, తపాలా విభాగం, పాఠశాల విద్య విభాగం, ఉన్నత విద్య విభాగం, రక్షణ మంత్రిత్వ శాఖ, రెవిన్యూ విభాగం, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం మంత్రిత్వ శాఖ, అణు శక్తి విభాగం, రేల్ వే మంత్రిత్వ శాఖ, ఆడిట్ ఎండ్ అకౌంట్స్ విభాగం, అణు శక్తి విభాగం మరియు దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తదితర వివిధ విభాగాల లో చేరనున్నారు. ప్రధాన మంత్రి ప్రసంగం వేళ లో దేశ వ్యాప్తం గా 43 ప్రదేశాల ను సంధానించడం జరిగింది.

సభ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఈ రోజు న 70,000 కు పైచిలుకు వ్యక్తుల కు నియామక లేఖల ను అందజేసిన క్రమం లో జాతీయ రోజ్ గార్ మేళా ప్రస్తుత ప్రభుత్వానికి నూతన గుర్తింపు వలె మారిపోయింది అన్నారు. బిజెపి మరియు ఎన్ డిఎ ల పాలన లో ఉన్న రాష్ట్రాలు సైతం ఇదే తరహా రోజ్ గార్ మేళా లను క్రమం తప్పక నిర్వహిస్తూ ఉండడం పట్ల ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం తాలూకు అమృత కాలం ఇప్పుడిప్పుడే ఆరంభమైంది అని శ్రీ నరేంద్ర మోదీ చెప్తూ, ప్రభుత్వ సేవ లో చేరుతున్న వారి కి ఇది చాలా సార్థకమైన ఘడియ. ఎలాగ అంటే రాబోయే 25 సంవత్సరాల లో భారతదేశాన్ని అభివృద్ధి చెందినటువంటి దేశం గా రూపొందించే దిశ లో తోడ్పాటు ను అందించే అవకాశాన్ని వారు దక్కించుకొన్నారు కదా అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. "వర్తమానం తో పాటు, మీరు దేశం యొక్క భవిష్యత్తు కు సర్వస్వాన్ని ఇవ్వవలసిందే" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ సందర్భం లో శ్రీ నరేంద్ర మోదీ క్రొత్త గా ఉద్యోగం లో నియామకం పొందిన వ్యక్తుల కు మరియు వారి కుటుంబ సభ్యుల కు అభినందనల ను వ్యక్తం చేశారు.

ఆర్థిక వ్యవస్థ లో ఉపాధి అవకాశాలు మరియు స్వతంత్రోపాధి సంబంధి అవకాశాలు అందివస్తుండడాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ముద్ర పథకం, స్టార్ట్-అప్ ఇండియా, స్టాండ్-అప్ ఇండియా ల వంటి వాటి ని గురించి ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ యువతీ యువకులు కొలువుల ను సృష్టించే వారు గా మారుతున్నారు అని ఆయన అన్నారు. యువతీ యువకుల కు ప్రభుత్వ నౌకరీల ను అందించేటటువంటి ప్రచార ఉద్యమం ఇంతకు ముందు ఎన్నడు ఎరుగనంతటిది అని ప్రధాన మంత్రి అన్నారు. ఎస్ఎస్ సి, యుపిఎస్ సి మరియు ఆర్ఆర్ బి వంటి సంస్థ లు క్రొత్త క్రొత్త వ్యవస్థ ల ద్వారా మరిన్ని ఉద్యోగాల ను కల్పిస్తున్నాయి. ఈ సంస్థ లు భర్తీ ప్రక్రియ ను సులభతరమైంది గాను, పారదర్శకమైనటువంటిది గాను మరియు సరళతరమైంది గాను మలచడం పట్ల శ్రద్ధ ను తీసుకొంటున్నాయి. అవి ఉద్యోగ నియామకం తాలూకు వ్యవధి ని ఒకటి, రెండు సంవత్సరాల నుండి కొద్ది నెలల కు తగ్గించివేశాయి అని ఆయన అన్నారు.

"ప్రస్తుతం భారతదేశం యొక్క వృద్ధి యాత్ర లో భాగస్వామి కావాలని యావత్తు ప్రపంచ దేశాలు ఆసక్తి ని కనబరుస్తున్నాయి" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. భారతదేశమన్నా, భారతదేశ ఆర్థిక వ్యవస్థ అన్నా ప్రపంచం లో నమ్మకం ఏర్పడింది అని ఆయన ప్రముఖం గా ప్రకటించారు. భారతదేశం తన ఆర్థిక వ్యవస్థ ను సరిక్రొత్త శిఖరాల కు తీసుకు పోతోంది అని ఆయన అన్నారు. ఆర్థిక మాంద్యం, ప్రపంచ వ్యాప్త మహమ్మారి మరియు ప్రస్తుతం కొనసాగుతున్నటువంటి యుద్ధం కారణం గా సరఫరా వ్యవస్థ లో తలెత్తిన అంతరాయం లు సహా, నేటి కాలం లో ఎదురైన సవాళ్ళ ను గురించి ఆయన ఈ సందర్భం లో ప్రస్తావించారు. అనేక బహుళ జాతి సంస్థ లు తయారీ కోసం వాటి మార్గాన్ని భారతదేశాని కి మళ్ళించుకొంటున్న వైనాన్ని, అలాగే దేశం లో వృద్ధి చెందుతున్నటువంటి విదేశీ మారక ద్రవ్య నిలవ ను గురించి ప్రధాన మంత్రి సోదాహరణం గా పేర్కొన్నారు. దేశం లోకి తరలి వచ్చిన విదేశీ పెట్టుబడులు ఉత్పత్తి లో పెంపుదల కు, విస్తరణ కు, క్రొత్త పరిశ్రమల ఏర్పాటు కు, అలాగే ఎగుమతుల లో వృద్ధి కి తోడ్పడుతున్నాయి, తద్ద్వారా ఉద్యోగ కల్పన అవకాశాలు త్వరితగతి న అధికం అవుతాయి అని శ్రీ నరేంద్ర మోదీ వివరించారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు ప్రైవేటు రంగం లో లక్షల కొద్దీ ఉద్యోగ అవకాశాల ను సృష్టించడాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా పేర్కొంటూ, దేశం యొక్క జిడిపి కి 6.5 శాతాని కంటే అధికం గా తోడ్పాటు ను అందించినటువంటి ఆటోమొబైల్ రంగాన్ని గురించి న ఉదాహరణ ను ఇచ్చారు. ప్రయాణికుల వాహనాలు, వాణిజ్య వాహనాలు మరియు ద్విచక్ర వాహనాలు, ఇంకా త్రిచక్ర వాహనాలు వేరు వేరు దేశాల కు ఎగుమతి అవుతూ ఉండడం అంతకంతకూ పెరుగుతూ ఉన్న విషయాన్ని పట్టి చూస్తే భారతదేశం లో ఆటోమోటివ్ ఇండస్ట్రీ యొక్క వృద్ధి ని గురించి అర్థం చేసుకోవచ్చు అని ఆయన అన్నారు. పది సంవత్సరాల క్రితం 5 లక్షల కోట్ల రూపాయల విలువ తో ఉన్న ఈ పరిశ్రమ ప్రస్తుతం 12 లక్షల కోట్ల రూపాయల పైచిలుకు స్థాయి కి చేరుకొంది అని ఆయన వెల్లడించారు. "ఇలెక్ట్రిక్ మొబిలిటీ యొక్క విస్తరణ కూడా భారతదేశం లో చోటు చేసుకొంటున్నది. పిఎల్ఐ పథకం ఆటో మోటివ్ ఇండస్ట్రీ కి సైతం సాయ పడుతోంది" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఆ కోవ కు చెందిన రంగాలు భారతదేశం లో లక్షల మంది యువత కు ఎన్నో ఉపాధి అవకాశాల ను కల్పిస్తున్నాయి అని కూడా శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

ఒక దశాబ్దం కిందటి తో పోల్చి చూసినప్పుడు, భారతదేశం మరింత స్థిరమైనటువంటి, సురక్షితం అయినటువంటి మరియు బలమైనటువంటి దేశం గా ఉంది అని ప్రధాన మంత్రి నొక్కివలికారు. ఇదివరకటి కాలాల్లో కుంభకోణాలు, ప్రజా ధన దుర్వినియోగం అనేవి పాలన తాలూకు గుర్తింపు చిహ్నాలు గా ఉన్నాయన్న సంగతి ని ఆయన గుర్తు కు తీసుకు వచ్చారు. "ప్రస్తుతం భారతదేశం తన రాజకీయ స్థిరత్వాని కి గాను ప్రసిద్ధి ని పొందింది. దీని కి ప్రస్తుత ప్రపంచం లో ఎంతో విలువ ఉంది. ఇవాళ భారతదేశం ప్రభుత్వాన్ని ఒక నిర్ణయాత్మకమైనటువంటి ప్రభుత్వం గా చూస్తున్నారు. ఇవాళ ఈ ప్రభుత్వం తన ప్రగతిశీలమైనటువంటి ఆర్థిక మరియు సామాజిక నిర్ణయాల కు గాను పేరు ను తెచ్చుకొన్నది" అని ఆయన అన్నారు. జీవించడం లో సౌలభ్యం, మౌలిక సదుపాయాల నిర్మాణం మరియు వ్యాపార నిర్వహణ లో సౌలభ్యం ల పరం గా జరిగిన కార్యాల ను గ్లోబల్ ఏజెన్సీ లు గుర్తిస్తున్నాయి అని ఆయన అన్నారు.

భారతదేశం భౌతిక మరియు సామాజిక మౌలిక సదుపాయాల కల్పన లో భారీ పెట్టుబడుల ను పెట్టింది అని ప్రధాన మంత్రి పునరుదాటించారు. సామాజికపరమైనటువంటి మౌలిక సదుపాయాల కల్పన ను గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, సురక్షితమైనటువంటి త్రాగునీటి లభ్యత కు జల్ జీవన్ మిశన్ ద్వారా పూచీ పడిన విషయాన్ని ఒక ఉదాహరణ గా పేర్కొన్నారు. జల్ జీవన్ అభియాన్ కోసం సుమారు నాలుగు లక్షల కోట్ల రూపాయల ను ఖర్చు చేయడమైంది అని ఆయన తెలిపారు. ఈ పథకం ఆరంభం అయినప్పుడు సరాసరి ని పట్టి చూశారంటే గనక 100 గ్రామీణ జనావాసాల లో 15 గ్రామీణ జనావాసాలు నల్లా నీటి సౌకర్యాన్ని కలిగి ఉన్నవి కాస్తా ప్రస్తుతం ప్రతి 100 కుటుంబాల లో 62 నల్లా నీటి ని అందుకొంటున్నాయి అన్నారు. ఇంకా, ఈ కార్యం శీఘ్రగతి న కొనసాగుతున్నదన్నారు. ప్రతి ఒక్క కుటుంబాని కి నల్లా నీరు అందుతున్న జిల్లాలు 130 గా ఉన్నాయి. ఈ పరిణామం కాలాన్ని ఆదా చేసింది. అంతేకాకుండా జలాధారిత వ్యాధుల బారి నుండి స్వేచ్ఛ లభించింది. స్వచ్ఛమైన జలం ఇంచుమించు 4 లక్షల అతిసార సంబంధి మరణాల ను అరికట్టడం తో పాటుగా జల నిర్వహణ కోసం మరియు వ్యాధుల కు చికిత్స కోసం వెచ్చించినటువంటి 8 లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం ఆదా కావడానికి సైతం దోహద పడినట్లు అధ్యయనాలు చాటిచెప్పాయని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాల ప్రభావం ఎన్ని విధాలు గా ఉంటుందో అభ్యర్థులు గ్రహించాలి అని ఆయన కోరారు.

వంశవాద రాజకీయాల వల్ల వాటిల్లే నష్టాల ను గురించి మరియు నియామకం ప్రక్రియ లో బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతాలను గురించి శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడారు. ఒక రాష్ట్రం లో బయటపడినటువంటి 'కొలువుల కోసం నగదు కుంభకోణం' అంశాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావిస్తూ, ఆ తరహా వ్యవస్థ వల లో పడవద్దంటూ యువత ను హెచ్చరించారు. వెలికి వచ్చిన వివరాల ను గురించి ఆయన వెల్లడిస్తూ, ఒక ఉపాహారశాల లో ఆహార పదార్థాల ధరల పట్టిక ను పోలి ఉండేలా ఫలానా ఉద్యోగాని కి ఫలానా రేటు అని పేర్కొంటూ ఒక సూచీ ని ఏ విధం గా తయారు చేసిందీ వివరించారు. దేశం లో రైల్ వే శాఖ మంత్రి గా వ్యవహరించిన ఒక వ్యక్తి ఒక ఉద్యోగాన్ని ఇచ్చినందుకు బదులు గా కొంత భూమి ని ఏ విధం గా సంపాదించుకొన్నదీ చాటిన 'కొలువుల కు గాను భూమి ని హస్తగతం చేసుకొన్న కుంభకోణం' ను గురించి కూడా ప్రధాన మంత్రి ప్రముఖం గా పేర్కొన్నారు. ఈ కేసు ను సిబిఐ దర్యాప్తు చేస్తోంది, మరి ఈ కేసు న్యాయస్థానాల లో పెండింగు పడింది అని ఆయన వ్యాఖ్యానించారు. వంశవాద రాజకీయాల లో నిమగ్నం అవుతూ, కొలువు ల పేరిట దేశ యువత ను దోపిడీ చేస్తున్న అటువంటి రాజకీయ పక్షాల విషయం లో యువత జాగ్రత గా ఉండాలి అని ప్రధాన మంత్రి హెచ్చరిక ను చేశారు. "ఒక ప్రక్కన నౌకరీ ల కోసం 'రేటు కార్డు' ను ముందుకు చాచేటటువంటి రాజకీయ పార్టీలు మన దేశం లో ఉంటే, మరొక ప్రక్కన యువత యొక్క భవిష్యత్తు ను వదిలం గా కాపాడుతున్నటువంటి ప్రస్తుత ప్రభుత్వం ఉన్నది. యువత భవిష్యత్తు ను 'రేటు కార్డు' శాసిస్తుందా, లేక తగిన జాగ్రత చర్యల పట్ల మొగ్గు చూపాలా అనేది ఇప్పుడిక దేశమే నిర్ణయిస్తుంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

ఇతర రాజకీయ పక్షాలు భాష పేరిట ప్రజల ను విభజించేందుకు చూస్తున్నాయని, ప్రభుత్వం బ్రతుకుదెరువు కు సంబంధించిన ఒక బలమైనటువంటి మాధ్యం గా భాష ను మలచుతున్నదని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. మాతృభాష లో ఉద్యోగ నియామక పరీక్షల ను నిర్వహించడానికి పెద్దపీట ను వేయడం యువతీ యువకుల కు ప్రయోజనాల ను అందిస్తోందని ఆయన అన్నారు.

ప్రస్తుత కాలం లో శరవేగం గా మునుముందుకు కదులుతున్న భారతదేశం లో ప్రభుత్వ వ్యవస్థలు మరియు ప్రభుత్వ ఉద్యోగులు పనిచేసేటటువంటి విధానం చాలా వేగం గా మార్పుల కు లోనవుతున్నాయని ప్రధాన మంత్రి స్పష్టంచేశారు. దేశం లో సామాన్య పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన కాలం అంటూ ఒకటి ఉండింది అని ఆయన గుర్తు చేశారు. అదే వర్తమానం లో అయితే ప్రభుత్వం తన సేవల ను పౌరుల గుమ్మం లోకి తీసుకు పోతూ వారి నివాసాల చెంతకు చేరుకొంటోంది అని ఆయన అన్నారు. ప్రజల అపేక్షల ను, ప్రభుత్వ కార్యాలయాలు మరియు విభాగాలు సేవల ను అందిస్తున్నటువంటి ప్రాంతం యొక్క అవసరాల ను అర్థం చేసుకొనేందుకు ప్రయత్నం జరుగుతోందని, మరి ప్రజల పట్ల సూక్ష్మ స్పందన ను కలిగి ఉండడం జరుగుతోందని ఆయన అన్నారు. మొబైల్ ఏప్స్ ద్వారా డిజిటల్ సర్వీసు లను అందజేయడం గురించిన ఉదాహరణ ను శ్రీ నరేంద్ర మోదీ ప్రస్తావించి, ప్రభుత్వ సదుపాయాల ను అందుకోవడాన్ని ఆ సర్వీసు లు సులభతరం చేశాయని, మరి ప్రజా ఫిర్యాదుల వ్యవస్థ ను నిరంతరాయం గా బలోపేతం చేయడం జరుగుతోందని తెలియజేశారు.

క్రొత్త గా ఉద్యోగం లో నియామకం జరిగిన అభ్యర్థులు దేశ పౌరుల పట్ల సంపూర్ణమైనటువంటి సూక్ష్మగ్రాహ్యత తో శ్రమించాలి అని ప్రధాన మంత్రి తన ప్రసంగం ముగింపు లో సూచించారు. "మీరు ఈ సంస్కరణల ను తప్పక మరింత ముందుకు తీసుకు పోవాలి. ఈ విషయాలన్నింటితో పాటు, మీరు మీ లోపలి నేర్చుకొనే తత్వాన్ని సదా కొనసాగించు కోవాలి." అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఇటీవలే వినియోగదారుల సంఖ్య ఒక మిలియన్ స్థాయి ని మించిపోయిన ఐజిఒటి ఆన్ లైన్ పోర్టల్ ను గురించి కూడా ఆయన ప్రస్తావించి, ఆ ఆన్ లైన్ పోర్టల్ లో అందుబాటు లో ఉన్న పాఠ్యక్రమాల సంపూర్ణ ప్రయోజనాన్ని స్వీకరించండంటూ వారి కి విజ్ఞప్తి ని చేశారు. " 'అమృత కాలం'లో రాబోయే 25 సంవత్సరాల యాత్ర లో అభివృద్ధి చెందిన భారతదేశం తాలూకు దార్శనికత ను సాకారం చేసే దిశ లో మనం అందరం కలసికట్టు గా ముందంజ వేద్దాం.. రండి" అని పిలుపునిస్తూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

ఉద్యోగాల కల్పన కు అత్యున్నత ప్రాధాన్యాన్ని ఇచ్చే విషయం లో ప్రధాన మంత్రి యొక్క వచన బద్ధత ను నెరవేర్చే దిశ లో రోజ్ గార్ మేళా ఒక ముందడుగు గా ఉంది. ఉద్యోగాల కల్పన ను రోజ్ గార్ మేళా పెంపొందింప జేస్తుంది అనే ఆశ ఉంది. దీనితో పాటు యువతీ యువకుల కు సాధికారిత కల్పన లో మరియు దేశాభివృద్ధి లో పాలుపంచుకొనే అవకాశాల ను వారికి అందించడం లో రోజ్ గార్ మేళా ఒక ఉత్ప్రేరకం వలె ఉండగలదన్న భావన కూడా ఉన్నది.

క్రొత్త గా ఉద్యోగాల లో నియామకం జరిగిన వారు 'కర్మయోగి ప్రారంభ్' ద్వారా వారంతట వారు గా శిక్షణ ను పొందే అవకాశాన్ని దక్కించుకొంటున్నారు. 'కర్మయోగి ప్రారంభ్' అనేది ప్రభుత్వం లో వేరు వేరు విభాగాల లో క్రొత్త గా నియామకం జరిగిన వారి కి ఉద్దేశించిన ఆన్ లైన్ మాడ్యూల్. ఇది ఐజిఒటి కర్మయోగి (తిఉూ ఐజీతీఎజీఎనీనితి) పోర్టల్ లో లభ్యం అవుతుంది. దీనిలో భాగం గా 400 కు పైచిలుకు ఇ-లర్నింగ్ పాఠ్యక్రమాల ను 'ఎక్కడయినా ఏ డివైస్ నుండి అయినా' నేర్చుకొనే విధం గా అందుబాటు లో కి తీసుకు రావడమైంది.

రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాలు

మెదక్, జూన్ 13:(నేటినిజం ప్రతినిధి):రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం జిల్లాలోని రెండు నియోజక వర్గాలలో తెలంగాణా వైద్య ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ నియోజక వర్గానికి సంబంధించి స్థానిక మాయ గార్డెన్ నందు ఉదయం 10 గంటలకు, నర్సాపూర్ నియోజక వర్గానికి సంబంధించి నర్సాపూర్ లోని సాయి కృష్ణ గార్డెన్స్ నందు ఉదయం పది గంటలకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో వైద్య రంగంలో సాధించిన ప్రగతితో పాటు కంటి వెలుగు, పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు, మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు తదితర కార్యక్రమాలపై వివరిస్తారని అన్నారు. ప్రభుత్వాసుపత్రులందు పేషంట్లకు పండ్లు పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. గర్భిణీ మహిళలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అందించే నూతన కార్యక్రమానికి శ్రీకారం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఆశా వర్కర్లు, ఏ.యెన్.ఏం. లు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, డాక్టర్లను సన్మానించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు,అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.

తెలంగాణలో గుణాత్మక మార్పు.. మంచినీటి గోస తీర్చింది కేసీఆరే : మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, జూన్ 13: తొమ్మిదేండ్ల కిందటి తెలంగాణకు ఇవాళ్టి తెలంగాణకు గుణాత్మకమైన మార్పు ఉన్నదని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఎంతో మంది సీఎంలు వచ్చినా తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల మంచినీటి గోస తీర్చలేదని, కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చి సీఎం కేసీఆర్ వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ తాగునీరు అందించినట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సిద్ధిపేట జిల్లా నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాక రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, దుబ్బాక నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీశ్ రావు హాజరై మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చి తొమ్మిదేండ్లు పూర్తయి పదో సంవత్సరంలో అడుగు పెట్టిన వేళ.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరిపితే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు జీర్ణం అయితలేదని, ఫెయిల్యూర్ అంటూ నోటికొచ్చినట్లుగా పిచ్చిగా మాట్లాడుతున్నారని ప్రతిపక్ష పార్టీలపై మంత్రి హరీశ్ రావు ఘాటుగా స్పందించారు.ఇప్పటి దాకా రూ. 6 వేల కోట్లు పరి ధాన్యం డబ్బులు రైతులకు అందించాం అని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం. రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదు. ప్రతి పక్షాలు చెప్పే మాటలు నమ్మొద్దు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు లేవని రాష్ట్ర మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

దేశంలోని 13 రాష్ట్రాలలో మహిళా బీడీ కార్మికులు ఉన్నారని, కానీ వారికి ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క రూపాయి ఇవ్వట్లేదని, కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో బీడీలు చేసే మహిళా కార్మికులకు రూ.2 వేల చొప్పున పెన్షన్ ఇస్తున్నారని చెప్పారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిద్ధిపేట జిల్లాలో 1.18 లక్షల మందికి పింఛన్లు ఉంటే, ఇవాళ 2 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. డబుల్ ఇంజన్ సర్కారు బీజేపీ పాలిత రాష్ట్రాలలో పెన్షన్ రూ. 600 ఇస్తే, తెలంగాణ రాష్ట్రంలో రూ. 2 వేలు ఇస్తున్నామని తెలిపారు.తెలంగాణ వచ్చాక ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చేసుకున్నాం అని మంత్రి తెలిపారు. 70 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగితే 30 శాతం ప్రయివేటులో జరుగుతున్నాయని పేర్కొన్నారు. రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్స్ ప్రారంభిస్తామన్నారు. గర్భిణీలకు 4వ, 7వ నెలలో ఈ న్యూట్రిషన్ కిట్లు అందిస్తాం అని చెప్పారు. గర్భిణీకి రక్త హీనత తగ్గించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

ఆడబిడ్డల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత : మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్, జూన్ 13:(నేటినిజం ప్రతినిధి): ఆడబిడ్డలకు అవకాశమిస్తే అద్భుతాలు సృష్టిస్తారని నమ్మే ముఖ్యమంత్రి కేసీఆర్ వారి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మార్కెట్ యార్డులో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు.

మంత్రి మాట్లాడుతూ మహిళా సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు. త్వరలో గృహలక్ష్మి పేరిట ఇల్లు నిర్మించుకునేందుకు మూడులక్షల ఆర్థిక సాయం అందజేయనున్నారని వివరించారు.మార్కెట్ కమిటీల్లోనూ మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంతోపాటు ఉద్యోగిణులకు ప్రసూతి సెలవులనూ పెంచిందని గుర్తు చేశారు.గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, గ్రామసంఘం నిధుల ద్వారా రుణాలను ఇస్తూ జీవనోపాధిని కల్పిస్తున్నదన్నారు.

రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఆరోగ్య మహిళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గతంలో 30 శాతం ఉన్న ప్రసవాలు 60 శాతానికి పెరిగాయని తెలిపారు. మహిళా సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మహిళలందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, మార్కెట్ కమిటీ చైర్మన్ సుహాసిని, డాక్టర్ సీతాలక్ష్మి, ఎంపీపీ సుజాత, జడ్పీటీసీలు, ప్రియాంక, శ్రీనాథ్, మహిళా సంక్షేమ శాఖ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వ అధిక ప్రాధాన్యం

-జడ్పి ఛైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, జిల్లా ఎస్పీ అఖిల్

రాజన్న సిరిసిల్ల, జూన్ 13:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని వరలక్ష్మి గార్డెన్స్ లో గార్డెన్ లో ఏర్పాటు చేసిన నారి శక్తి పురస్కారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పి ఛైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ చైరపర్సన్ లు జిందం కళ, రామతీర్థపు మాధవిలు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన రంగోలి(ముగ్గుల)పోటీలలో మండల స్థాయిలో మొదట స్థానంలో వచ్చినా వారికి, వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన వారికి పురస్కారాలు అందజేశారు.

అనంతరం జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి మాట్లాడుతూమహిళా పరిరక్షణలో తెలంగాణ పోలీస్ శాఖ అద్భుతమైన ఫలితాలను సాధించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని ప్రభుత్వం నేరాల నియంత్రణకు కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి మన దేశంలో ఎక్కడ లేనటువంటి ఆవిష్కరణలలో భాగంగా మహిళల రక్షణ, భద్రత కోసం చాలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగా ప్రతి జిల్లాలో షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళా సురక్షిత అంటే మహిళలకు మాత్రమే బాధ్యత కాదని, ఇది అందరి బాధ్యత అని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని మహిళల రక్షణ నే ధ్యేయంగా మహిళల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వివిధ కార్యక్రమాలతో జిల్లా పోలీస్ యంత్రాంగం ముందుకు సాగుతుంది అని, అందులో భాగంగా ఈ రోజు జ్వాల (సెల్ఫ్ డిఫెన్స్) కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 22 వ తేదీ తరువాత ఒక మహిళ మార్షల్ ఆర్ట్ మాస్టర్ ని ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని కళాశాలల్లో, పాఠశాలల్లో విద్యార్థినులకు, మహిళలకు ఆత్మరక్షణపై శిక్షణ ఇవ్వనున్నామని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవలన్నారు. తనకు తానుగా రక్షించుకోవడమే మొదటి మెట్టు అని,మహిళలు అత్యంత శక్తివంతులని అన్నారు. ఇలాంటి ఆత్మ రక్షణ శిక్షణ వలన సమస్య పరిష్కార శక్తిని, మానసిక ఒత్తిడిని దూరం చేస్తుందని అన్నారు. అని మహిళలు ఆపద సమయంలో నిర్భయంగా ముందు వచ్చి తమ సమస్యను పరిష్కరించుకోవలని ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళుతూ అన్ని రంగాలలో విజయం సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, షీటీమ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రమేష్ బాబును కలిగిన న్యాయవాదులు